

visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




శుక్రవారం | 31 మే 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 182

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం బహుళ. అష్టమి ఉ.8.45, శతభిషం ఉ.5.48, వర్జ్యం మ.11.45 నుంచి 1.15 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.05 నుంచి 8.56 వరకు తిరిగి మ.12.21 నుంచి 1.12 వరకు



## ఐదోరోజూ నష్టాల్లోనే సూచీలు

● 74వేల దిగువకు దేశీయ స్టాక్ మార్కెట్లు ● సెన్సెక్స్ 617 పాయింట్లు ● నిఫ్టీ 216 పాయింట్లు నష్టం

5లో



## సీఎస్ జవహర్ రెడ్డి బినామీలు వీరే

● పేర్లను వెల్లడించిన జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ● అసైన్డ్ భూములు క్రమబద్ధీకరించుకునే జీవోను రద్దు చేయాలని డిమాండ్

2లో

మీరు వేసే ఒక్కో ఓటు నన్ను

# మరింత బలపరుస్తుంది



● గంగా నది నన్ను అక్కున చేర్చుకున్నది ● భక్తి, శక్తి, విరక్తికి ప్రతీక కాశీ ● ఓటర్లందరూ పోలింగ్‌లో పాల్గొనాలి ● వారణాసి ఓటర్లకు ప్రధాని వీడియో సందేశం

దేశంలో లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికల 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఈ నేపథ్యంలో వారణాసి ఓటర్లకు ప్రధాని మోదీ వీడియో సందేశం పంపారు. మీరు వేసే ఒక్కో ఓటు నన్ను మరింత బలపరుస్తుంది.

6లో

ధ్యానం చేస్తే

# జ్ఞానం రాదు

● గాంధీ గురించి సినిమా చూసిన తర్వాత తెలిసిందా? ● చదువుకోని వాడు ప్రధాని అయితే ఇలానే ఉంటుంది ● మోడీ రాజకీయాలు ద్వేషంతో నిండిపోయాయని ఎద్దేవా ● తన పేరును 758 సార్లు చెప్పుకుని ప్రచారం ● ప్రధాని నరేంద్ర మోడీపై ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే ఫైర్



6లో

లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చివరి రోజున కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గాంధీజీపై ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఏడోవిడత ఎన్నికల ప్రచారం గురువారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో మీడియాతో ఖర్గే మాట్లాడారు. మహాత్మాగాంధీ గురించి సినిమా చూసిన తర్వాత చాలామంది తెలుసుకున్నారని మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే స్పందిస్తూ.. ప్రధానమంత్రి చదువుకుని ఉంటే ఇలాంటి మాటలు చెప్పువారుకాదన్నారు. ఆయన ప్రకటన ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు.



కౌంటింగ్ రోజు అలజడి సృష్టిస్తే

## కఠిన చర్యలు

● ఫలితాల రోజు ర్యాలీలు, వేడుకలు నిషేధం ● కౌంటింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ ● ఏ చిన్న అలజడి జరిగినా అరెస్టు ● ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా

2లో

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణకు

## ఇదే చివరి అవకాశం

● ఆర్థిక వృద్ధి కుంటుపడిందంటూ ప్రధాని మోడీ, బీజేపీ సర్కారుపై విమర్శలు ● పంజాబ్ ఓటర్లకు 3 పేజీల బహిరంగ లేఖ రాసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ఇక రాష్ట్ర గీతంగా

# జయ జయహే తెలంగాణ



● గేయాన్ని ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం ● ఘనంగా రాష్ట్ర ఏర్పాటు పదవ వేడుకలు ● వేడుకలకు ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ హాజరవుతారు ● అమరులకు ఘనంగా నివాళులర్పిస్తాం ● టీఎస్‌ను టీజీగా మార్చాం ● అందెశ్రీ రాసిన పాటలో ఎలాంటి మార్పు లేదు ● వేడుకల్లో అందెశ్రీకి కీరవాణిలకు సన్మానం ● రాష్ట్ర ఆవిర్భావ వేడుకల గురించి వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి

6లో

## ఫోన్ ట్యాపింగ్‌పై సెంట్రల్ దృష్టి



● బీజేపీ పెద్దలను ఇరికించేందుకు స్కెచ్ వేశారన్న వాగ్మూలం ● సెంట్రల్ ఇంటెలిజెన్స్ వింగ్ రంగంలోకి దిగినట్టు కథనాలు ● వివరాలు అందించాలంటూ ఆదేశాలు? ● తెలంగాణ పోలీసులతో మంతనాలు జరిపినట్టు ఊహాగానాలు ● త్వరలో సిబిఐ అధికారులు హైదరాబాద్‌కు రానున్నట్లు సమాచారం

6లో

# మరోసారి మన ప్రభుత్వం



2లో

● ఐదేళ్ల క్రితం పజలు ఇచ్చిన చారిత్రక తీర్పు ● మళ్లీ వారి ఆశీస్సులతో మళ్లీ అధికారంలోకి ● మంచినకొనసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు ● సీఎం జగన్ ఆసక్తికర ట్వీట్..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓ ఆసక్తికరమైన పోస్ట్ ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడి దయ, ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజున మన పార్టీ అధికారంలోకి వచ్చింది. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబానికి మంచి చేసింది. ప్రజలందరి దీవెనలతో మరోసారి ఏర్పాటుకానున్న మన ప్రభుత్వం ఇదే మంచిని కొనిసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివ్యాఎద్ధి దిశగా మరిన్ని అడుగులను ముందుకువేస్తుంది అంటూ సీఎం జగన్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

## అంతా ఇంతే!



ఇప్పటికైనా తెలంగాణ ఇచ్చింది సోనియానే అని బలంగా చెప్పుకుందాం

రాష్ట్ర అధికార చిహ్నం

# ఆవిష్కరణ వాయిదా

● తెలంగాణ అస్థిత్వానికే ముప్పుకలిగేలా అనాలోచిత నిర్ణయాలని విమర్శలు ● కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఆగ్రహం ● చార్మినార్ వద్ద కేటీఆర్‌తో సహా పలువురు నేతల నిరసనలు

రాష్ట్ర అధికార చిహ్నం ఆవిష్కరణ వాయిదా పడింది. తెలంగాణ అస్తిత్వానికే ముప్పుకలిగేలా అనాలోచిత నిర్ణయాలతో ముందుకెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్, తెలంగాణ సమాజం నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చిహ్నంలోని కాకతీయ కళాతోరణం చార్మినార్ తొలగింపుపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడంతో ప్రభుత్వం వెనుకడుగు వేసింది. జూన్ 2న రాష్ట్ర గీతం జయ జయయే తెలంగాణ గేయం మాత్రమే ఆవిష్కరిస్తామని ప్రభుత్వం తెలిపింది. అధికార చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై స్పష్టత రాకపోవడంతో పాటు 200 వరకు సూచనలు వచ్చినట్లు తెలిసింది. మరిన్ని సంప్రదింపులు జరిపిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇక తెలంగాణ అధికారిక చిహ్నం మార్పు ప్రతిపాదన దృాఎష్ట్యా.. ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ నేతలు గురువారం ఉదయం చార్మినార్ వద్ద ఆందోళన నిర్వహించారు.





## ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావుకు ఊరట

- క్యాట్ ఉత్తర్వుల్ని సస్పెండ్ చేసేందుకు హైకోర్టు నిరాకరణ
- ఇటీవలే ఏబీవీపై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ క్యాట్ ఉత్తర్వులు

అమరావతి... ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు హైకోర్టులో ఊరట దక్కింది. క్యాట్ (కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్) ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. క్యాట్ ఉత్తర్వులో జోక్యం చేసుకోబోమని కోర్టు తెలిపింది. ఇటీవల ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ను ఎత్తివేస్తూ క్యాట్ ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులను నిలువుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది.. ఈ పిటిషన్పై విచారణ జరిపిన కేంద్రం.. క్యాట్ ఉత్తర్వులను సస్పెండ్ చేసేందుకు నిరాకరించింది. ఏబీ వెంకటేశ్వరరావుకు ఇంకొక్క రోజు (మే 31) మాత్రమే సర్వీస్ ఉంది.

మరి ఆయనకు ప్రభుత్వం పోస్టింగ్ ఇస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఏబీ వెంక టేశ్వరరావు టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇంటిలిజెన్స్ చీఫ్గా పనిచేయగా.. 2019 ఎన్నికల సమయంలో ఆయన్ను ఎన్నికల సంఘం బదిలీ చేసింది. ఆ తర్వాత జగన్ సర్కార్ అధికారంలోకి రాగా.. నిఘా పరికరాల కొనుగోళ్ల విషయంలో ఆయన్ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అయితే ఆయన కోర్టును ఆశ్రయించగా.. విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించింది.. ఆ వెంటనే ఆయన సీఎస్ను కలిసి తనకు పోస్టింగ్ ఇవ్వాలని కోరారు. అయితే మళ్లీ ఆయన్ను రెండోసారి కూడా సస్పెండ్ చేసింది ప్రభుత్వం.



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓ ఆసక్తికరమైన పోస్ట్ ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దేవుడి దయ, ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో సరిగ్గా ఐదేళ్ల క్రితం ఇదే రోజున

# మరోసారి మన ప్రభుత్వం

- ఐదేళ్ల క్రితం ప్రజలు ఇచ్చిన చారిత్రక తీర్పు
- మళ్లీ వారి ఆశీస్సులతో మళ్లీ అధికారంలోకి
- మంచిని కొనసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా మరిన్ని అడుగులు
- సీఎం జగన్ ఆసక్తికర ట్వీట్

మన పార్టీ అధికారంలోకి వచ్చింది. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా ప్రతి కుటుంబానికి మంచి చేసింది. ప్రజలందరి దీవెనలతో మరోసారి ఏర్పాటుకానున్న మన ప్రభుత్వం ఇదే మంచిని కొనిసాగిస్తూ రాష్ట్ర సమగ్రాభివృఎద్ధి దిశగా మరిన్ని అడుగులను ముందుకువేస్తుంది అంటూ సీఎం జగన్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

అయితే, ఐదేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. 2019 మే 30న వేలాది మంది అభిమానుల హర్షధ్వానాల మధ్య ఆయన ఏపీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. సరిగ్గా మధ్యాహ్నం 12.23 గంటలకు జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.

విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో అట్టహాసంగా జగన్ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాదావుగా 40 వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. ఏపీ సీఎంగా ప్రమాణం చేసి నేటికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా జగన్ ఈ విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు

### కౌంటింగ్ రోజు అలజడి సృష్టిస్తే

# కఠిన చర్యలు

- ఫలితాల రోజు ర్యాలీలు, వేడుకలు నిషేధం
- కౌంటింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్
- ఏ చిన్న అలజడి జరిగినా అరెస్టు, కఠిన చర్యలు
- ఏపీ సీఈవో ముకేష్ కుమార్ మీనా




ఓట్ల లెక్కింపు రోజు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏ చిన్న ఇబ్బంది కలిగించినా.. ఉపేక్షించబోమని ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ ఉంటుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో కౌంటింగ్ ఏజెంట్లు అలజడి సృాఎష్టిస్తే.. వెంటనే బయటకి పంపిస్తామని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కౌంటింగ్ రోజు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎలాంటి ర్యాలీలు, విజయోత్సవ వేడుకలు నిర్వహించేందుకు అనుమతి లేదని మరోసారి స్పష్టం చేశారు. కౌంటింగ్ పూర్తన తర్వాత కూడా పోలీసుల నిఘా కొనసాగుతుందని ముకేష్ కుమార్ మీనా తెలిపారు రాజకీయ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో నిబంధనల ప్రకారం నడచుకోవాలని సీఈవో ముకేష్ కుమార్ మీనా సూచించారు.

మచిలీపట్నంలోని కృాఎష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాలాజీ, జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి గురువారం (మే 30) ఆయన పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు, కౌంటింగ్ కేంద్రం భద్రతను తనిఖీ చేశారు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలో 14 టేబుళ్లు ఉంటాయని ముకేష్ కుమార్ మీనా తెలిపారు. ఇంటర్నెట్ సౌకర్యం, సీసీటీవీ కెమెరాలు ఉంటాయని వెల్లడించారు. మచిలీపట్నంలోని కౌంటింగ్ కేంద్రంలో స్ట్రాంగ్ రూమ్లోకి వెళ్లి భద్రతను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ల వద్ద నిరంతర నిఘా ఉందని తెలిపారు.

ఓట్ల లెక్కింవులో పాల్గొనే సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చామని ముకేష్ కుమార్ మీనా తెలిపారు. సీఆర్పీఎఫ్ దళాలు భద్రతను పర్యవేక్షిస్తాయని, ఎన్నికల ఫలితాల తర్వాత ఆయా జిల్లాలోని సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ పికెటింగ్ ఉంటుందని చెప్పారు. కేంద్రం నుంచి అదనవు బలగాలు వచ్చాయని, రాష్ట్రవ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ముకేష్ కుమార్ మీనా తెలిపారు.

# సీఎస్ జవహర్ రెడ్డి బినామీలు వీరే

- పేర్లను వెల్లడించిన జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్
- అసైన్డ్ భూములు క్రమబద్ధీకరించుకునే జీవోను రద్దు చేయాలని డిమాండ్




విశాఖపట్నం... రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఉత్తరాంధ్రా జిల్లాలలో 596 జీ వో ను సాకుగా చేసుకొని బినామీల ద్వారా వందల ఎకరాల భూములను కొట్టేశారనే ఆరోపణలను రుజువు చేసేందుకు సిద్ధమని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ప్రకటించారు. సీఎస్ ఇచ్చే లీగల్ నోటీసులకు భయపడేదే లేదని జనసేన స్పష్టం చేశారు. గురువారం విశాఖలో విలేకరులతో మాట్లాడారు. అన్నవరం సమీపంలోని ఏ 1 హోటల్ అధినేత చోడ్రాజు సత్య కృాఎష్ణంరాజు , విశాఖ కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పేరిచర్ల శ్రీనివాసరాజు లు జవహర్ రెడ్డికి బినామీలుగా వ్యవహరించారని అన్నారు. సూర్రెడ్డి త్రిలోక్ జవహర్ రెడ్డి వ్యవహారాలకు బ్రోకర్ అని మూర్తి యాదవ్ ప్రకటించారు. వందల కోట్ల లావాదేవీలు, వందల ఎకరాల వ్యవహారాలు చోడ్రాజు సత్య కృాఎష్ణంరాజతో జవహర్ రెడ్డి చేయడం వల్లే గత నెల 17 వ తేదీన మరణిస్తే జవహర్ రెడ్డి ఆఘమేఘాల మీద అన్నవరం వచ్చారని చెప్పారు. జవహర్ రెడ్డి చనిపోయిన రోజు కుటుంబం మీద ఎటువంటి సానుభూతి చూపకపోగా, లావాదేవీలకు సంబంధించిన సెటిల్ మెంట్ల కోసం తీవ్ర వత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు. జవహర్ రెడ్డి వేధింవుల నుంచి రాజు కుటుంబానికి రక్షణ కల్పించాల్సలిన అవసరం ఉందని మూర్తి యాదవ్ స్పష్టం చేసారు. విశాఖ లోని చారిత్రాత్మక ఎర్రమట్టిదిబ్బల ప్రాంతానికి డీ పట్టాలు ఇచ్చి వాటిని కాజేసిన వ్యక్తి కూడా జవహర్ రెడ్డేనన్నారు. విశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే పేరిచర్ల శ్రీనివాసర రాజు ద్వారా ఎర్రమట్టిదిబ్బలు ఉన్న నిడిగట్టు, నేరెళ్లవలస లలో వంద ఎకరాల డీ పట్టాలను అమాయక దళితులనుంచి బలవంతంగా అగ్రిమెంట్లు చేయించుకొన్నారని చెప్పారు. విశాఖ ఆంధ్రా విశ్వవిద్యాలయంలో పనిచేసిన మంత్రి మేరుగు నాగర్జున కు ఇందులో కొన్ని భూములకు అగ్రిమెంట్లు వుండడంతో రెండు పార్టీలు దళితుల పొట్టగొట్టి సెటిల్ చేసుకొన్నారని ఆరోపించారు. ఈ భూముల విలువే వందల కోట్ల రూపాయలని చెప్పారు.

కావులుప్పాడ సర్వే నెంబర్.16, 39 ల్లోని 45 ఎకరాల్లో కృాఎష్ణంరాజు, శ్రీనివాసరాజు లు వేసిన లే ఔట్, కొమ్మాది చైతన్య కళాశాల సమీపంలో రెండు ఎకరాల భూమి, ఎండాడలో పది వేల గజాల భూమిని జవహర్ రెడ్డి తన బినామీలతో కొనిపించారన్నారు. భోగాపురం విమానాశ్రయం చుట్టూ,ఆనందపురం, భీమలి,పద్మనాభం, పూసపాటిరేగ మాడలాలలో వందల ఎకరాలు డీ పట్టా భూములను జవహర్ రెడ్డి కొట్టేశారని స్పష్టం చేశారు. దమ్ముంటే ఈ సీ లు , సర్టిఫైడ్ కాపీల సైట్ తెరవాలని సవాల్ చేశారు. జవహర్ రెడ్డి వేల కోట్ల భూ దందా బయటపెట్టగానే రాష్ట్ర స్టాంవులు , రిజిస్టషన్ల శాఖ డాక్యుమెంట్లు అందుబాటులో వుండే ఐ జీ ఆర్ ఎస్ సైట్ ను మూసేసిందని ఆరోపించారు. లీగల్ గా ఫైట్ చేస్తానని పదే పదే ప్రకటనలు చేసే జవహర్ రెడ్డి నిజాయితీ పరుడే అయితే, దమ్మూ ధైర్యం వుంటే రాష్ట్ర పరిపాలనా విభాగం అధిపతి హోదాలో ముందు ఈసీ , సర్టిఫైడ్ కాపీలు కనిపించే వెబ్సైట్ ను ఓపెన్ చేయించాలని మూర్తి యాదవ్ సవాల్ విసిరారు. జవహర్ రెడ్డి తన భాగోతం బటయపడకుండా వుండేందుకు భయంతో ఈ సైట్ ను మూసేయించారని ఆరోపించారు. రాజ్యంగ స్పూర్తికి , 1977 చట్టానికి విరుద్ధంగా దళితుల చేతుల్లోని భూములను డబ్బు ఉన్న వారికి బదలాయించే జీ వో 596 ను వెంటనే రద్దు చేయాలని మూర్తి యాదవ్ డిమాండు చేశారు. దళితుల సంక్షేమం దృష్ట్యా ఈ జీ వో క్రింద జరిగిన లావాదేవీలను అబయన్స్ లో పెట్టాని కోరారు. అసులు దళితులు, బీసీల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కేటాయించిన భూమిని వ్యవసాయ అవసరాలకే వాడాలని, అందుకు విరుద్ధంగా జవహర్ రెడ్డి నేతృాఎత్వంలోని అధికారులు రియల్ ఎస్టేట్ కు భూములు బదిలీ అవుతుంటే చూస్తూ ఎలా ఉన్నారని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి జవహర్ రెడ్డిని తప్పలించాలని ,ఎన్నికల సంఘం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## పల్నాడు జిల్లాలో ఇంత ఫ్యాక్షనిజం ఉందా?


- ఇటీవల పల్నాడు జిల్లా ఎస్పీగా నియమితురాలైన మలికా గార్గ్
- వినుకొండలో పోలీసులు ఏర్పాటు చేసిన సభకు హాజరు
- చెడు ఘటనలతో పల్నాడు ప్రచారంలోకి రావడం బాధాకరమని వెల్లడి
- పది రోజుల్లోనే 1,200 మందిని అరెస్ట్ చేశామన్న మలికా గార్గ్
- ఎగ్జిట్ పోల్స్ వివరాలు ఇంట్లో కూర్చునే వినాలని స్పష్టీకరణ

పల్నాడు... ఇటీవలే పల్నాడు జిల్లా ఎస్పీగా బాధ్యతలు అందుకున్న మలికా గార్గ్ నేడు వినుకొండలో పోలీసులు ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పల్నాడు జిల్లా దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చిందని అన్నారు. చెడు ఘటనలతో పల్నాడు ప్రచారంలోకి రావడం బాధాకరమని పేర్కొన్నారు. పల్నాడు జిల్లాలో ఇంత ఫ్యాక్షనిజం ఉందా? అని తన ఫ్రెండ్స్ అడుగుతున్నారని ఎస్పీ మలికా గార్గ్ వెల్లడించారు. నరసరావుపేట, మాచర్ల పేరు చెడుగా మార్మోగుతోందని తెలిపారు కర్రలు, రాడ్లు చేతులతో పట్టుకుని తిరగడం, దాడులు చేయడం అవసరమా? అని ప్రశ్నించారు. కేవలం 10 రోజుల వ్యవధిలోనే పల్నాడు జిల్లాలో 160 కేసులు నమోదయ్యాయని, దాదావు 1,200 మందిని అరెస్ట్ చేశామని మలికా గార్గ్ వెల్లడించారు. నరసరావుపేట జైలులో ఖాళీ లేక రాజమండ్ర జైలుకు పంవుతున్నామని వివరించారు. ఎగ్జిట్ పోల్స్ వివరాలు వస్తే ఇళ్లలోనే కూర్చుని వినాలని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు రోడ్లపై ఎవరూ తిరగొద్దని హెచ్చరించారు. జిల్లాలో 144 సెక్షన్ ను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని, శాంతిభద్రతలపై రాజీపడే ప్రసక్తేలేదని ఎస్పీ మలికా గార్గ్ స్పష్టం చేశారు..

### కౌంటింగ్‌ను గందరగోళం చేసేందుకు

# సజ్జల ప్రయత్నం

- కోడ్ ఉల్లంఘిస్తున్న సజ్జలను వెంటనే అరెస్టు చేయాలి
- టీడీపీ నేత దేవినేని ఉమ డిమాండ్



అమరావతి : నిబంధనలు పాటించే వాళ్లు కౌటింగ్ ఏజెంట్లుగా తమకు అవసరం లేదని సజ్జల రామకృాఎష్ణారెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై టీడీపీ మండిపడింది. సజ్జల రామకృాఎష్ణారెడ్డిపై ఎన్నికల సంఘం తక్షణమే క్రిమినల్ కేసు పెట్టి అరెస్ట్ చేయాలని టీడీపీ నేత దేవినేని ఉమ డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి , సీఎస్ జవహర్ రెడ్డి డైరెక్షన్ లోనే సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నాడని ..జవహర్ రెడ్డి సహకారంతో వీరి ఆటలు సాగుతున్నాయన్నారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎస్ పదవికి మచ్చ తెచ్చిన జవహన్ రెడ్డిని తక్షణమే పదవి నుంచి తప్పించాలని టీడీపీ డిమాండ్ చేస్తోందన్నారు. సలహాదారుగా ప్రజల సొమ్ము తింటున్న సజ్జలకు బుద్ధి ఉందా అని దేవినేని ఉమ ప్రశ్నించారు. ఐదేళ్లుగా రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. ఇప్పుడు ఓటమి భయంతో కౌంటింగ్ రోజున విధ్వంసం సృాఎష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించరా. రూల్స్ ఫాలో అయ్యేవాళ్లు తమకు అవసరం లేదని, టీడీపీ-జనసేన ఏజెంట్లకు అడుగడుగునా అడ్డం పడాలని సజ్జల హితబోధ చేయడం సిగ్గుచేటన్నారు.

ఈవీఎం ధ్వంసం చేసిన పిన్నెల్లిపై చర్యలు తీసుకోమనకుండా ఆ వీడియో ఎలా బయటకు వచ్చిందని సజ్జల ఏడుస్తున్నాడని రాష్ట్రానికి మీరు చేసిన నష్టం చాలదా? తప్పులు చేసినా కాపాడతామని భరోసా ఇస్తారా అని ప్రశ్నించారు. సజ్జల మాటలను బట్టి చూస్తే వైసీపీకి చట్టం, ఎన్ని కల సంఘం పట్ల ఉన్న గౌరవం ఏ పాటిదో అర్ధమవుతుందని దేవినేని ఉమ వ్యాఖ్యానించారు.

ఇలా చట్టాలను అతిక్రమించే వారిని ఉపేక్షించకూడదన్నారు. సజ్జల నోరు అదువులో పెట్టుకోవాలి. ఓటమి భయంతో కుట్రలు, కుతంత్రాలకు తెరలేపారన్నారు. పైగా వైసీపీ చీఫ్ ఏజెంట్లకు సజ్జల చేసిన హితభోధలను బ్లూ మీడియా పదేపదే ప్రసారం చేసిందని.. ఆయా యాజమాన్యలపైనా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెంట్లను రెచ్చగొట్టేలా మాట్లాడటం ద్వారా 1951, ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సజ్జల ఉల్లంఘించాడని దేవిని ఉమ స్పష్టం చేశారు. తాడేపల్లి వేదికగా వైసీపీ నేతలు పలువురు రిటర్నింగ్ అధికారులను బెదిరిస్తున్నారని ఆరోపించారు.

యర్రగొండపాలెం రిటర్నింగ్ అధికారిణి శ్రీలేఖను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేయి చూపిస్తూ బెదిరించాడు. మాకు రూల్స్ చెప్పకూడదు, అడ్డుపడకూడదని హెచ్చరించాడు. అయినా ఆర్వోను విధుల నుంచి తప్పించారన్నారు. నిజాయితీగా పని చేస్తున్న అధికారులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. లండన్లో ఉన్న జగన్ కౌంటింగ్ రోజున అల్లర్లు చేయమని కేడర్ ను రెచ్చగొడుతున్నాడని మండిపడ్డారు.

# ఎన్నికల ప్రచారంలో మోడీ రికార్డ్

- 76 రోజుల్లో ఏకంగా 206 ర్యాలీలు, రోడ్ షోలు, సభలు
- పార్టీ గెలుపు కోసం అవిశ్రాంత పోరాటం
- నాలుగు రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టితో ప్రచారం
- ఒడిశాపై కన్నేసిన కమలనాధులు
- దక్షిణంలో ఉనికి కోసం పోరాటం
- సొంత రాష్ట్రంలో ఐదు కార్యక్రమాలు



అమరావతి: దేశ వ్యాప్తంగా చివరి, ఏడో దశ ఎన్నికల ప్రచారం గురువారం సాయత్రం ఆరు గంటలకు ముగిసింది. జూన్ ఒకటిన పోలింగ్ జరగనుంది. ఓట్ల లెక్కింవు దేశ వ్యాప్తంగా జూన్ 4న జరుగుతుంది. ఎన్నికల సందర్భంగా దేశ వ్యాప్తంగా నేతలు అందరూ విస్తృాఎతంగా ప్రచారం చేశారు. పార్టీ గెలువు కోసం అవిశ్రాంత పోరాటం చేశారు. ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా ప్రచారం చేశారు. ఈసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన రోజు మార్చి 16 నుంచి ప్రధాని ఎన్నికల మారథాన్ నిర్వహించారు. దేశంలో ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ రికార్డు సృాఎష్టించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన మార్చి 16 నుంచి మే 30 వరకు 76 రోజుల పాటు ర్యాలీలు, రోడ్ షోలు, సభలు అన్ని కలిపి 206 కార్యక్రమాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గత మూడు రోజులుగా రోజుకు ఐదు ప్రచార కార్యక్రమాలు చేపట్టారు. అంతే కాదు గత 22 రోజులుగా రోజుకు నాలుగు చోట్ల ప్రచారం చేశారు. భారతదేశ వ్యాప్తంగా మే నెలలో ప్రధాని 96 ప్రచార కార్యక్రమాలకు హాజరయ్యారు. ప్రధాని మోదీ ముఖ్యంగా నాలుగు రాష్ట్రాలపై దృాఎష్టి సారించారు. అత్యధిక లోక్ సభ స్థానాలు (80 స్థానాలు) ఉన్న ఉత్తరప్రదేశ్లో అత్యధికంగా 31 ఎన్నికల కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగించారు. 2019లో యూపీలో ఎన్డీఏ 64 సీట్లు గెలుచుకుంది. ఈ సారి కూడా ఆ రాష్ట్రంలో బీజేపీ తన సత్తా చాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆ తరువాత బీహార్లో 20 ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ప్రధాని పాల్గొన్నారు.

మహారాష్ట్ర 19, పశ్చిమ బెంగాల్లో 18 కార్యక్రమాల్లో పాల్గొని ఎన్డీఏ తరవున ప్రచారం చేశారు. ఈ సారి పశ్చిమ బెంగాల్లో బీజేపీ తన సంఖ్యను పెంచుకోవాలని భావించింది. అందుకే ప్రధాని మోదీ కోల్కతాలో పెద్ద రోడ్ షోతో పాటు 18 ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ముంబై, పాట్నాలలో ప్రధాని మోదీ రోడ్షోకు కూడా భారీగా జనం తరలివచ్చారు. ఒడిశాలో బీజేపీ ఒంటరిగా వెళ్లాలని నిర్ణయించుకుంది. ముఖ్యమంత్రి నవీన్ పాతక్కు చెక్ పెట్టేందుకు ప్రధాని 10 ర్యాలీలు నిర్వహించారు. వూరీలో భారీ రోడ్ షో నిర్వహించారు. అలాగే మధ్యప్రదేశ్లో 10 ప్రాంతాలు, జార్ఖండ్లో 7 చోట్ల మోదీ ప్రచారం చేశారు. రాజస్థాన్, ఛత్తీస్గఢ్లలో నాలుగు ప్రాంతాల చొప్పన ప్రచారం నిర్వహించారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ఉనికి కాపాడుకునేందుకు పోరాటం చేసింది. మొత్తం ఐదు రాష్ట్రాల్లో 35 ఎన్నికల ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో కూడా అత్యధికంగా కర్ణాటక, తెలంగాణలో 11 చొప్పన, తమిళనాడులో ఏడు ప్రచారాలు చేశారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్లో ఆయన ఐదు ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. మే 30న హోషియార్పూర్లో చివరి ప్రచార ర్యాలీ నిర్వహించారు. పంజాబ్లో నాలుగు, హర్యానాలో మూడు ర్యాలీలు చేపట్టారు. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్లో రెండు చొప్పున ర్యాలీలు చేశారు. నిరంతరాయంగా చేసిన ప్రచారాలతో మోదీ తన 2019 రికార్డును చెరిపేశారు. 2019 ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ దాదావు 145 బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించారు.

### ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణకు

# ఇదే చివరి అవకాశం

- ఆర్థిక వృద్ధి కుంటుపడిందంటూ ప్రధాని మోడీ, బీజేపీ సర్కారుపై విమర్శలు
- పంజాబ్ ఓటర్లకు 3 పేజీల బహిరంగ లేఖ రాసిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్



న్యూఢిల్లీ: దేశంలో లోక్సభ ఎన్నికలు-2024 చివరి దశ పోలింగ్కు ముందు మాజీ ప్రధాని, కాంగ్రెస్ కురువృాఎద్ధుడు మన్మోహన్ సింగ్ పంజాబ్ ఓటర్లకు భావోద్వేగ లేఖ రాశారు. దేశాన్ని రక్షించడానికి ఇదే చివరి అవకాశమంటూ 3 పేజీలతో కూడిన భావోద్వేగ లేఖను గురువారం విడుదల చేశారు. నిరంకుశ పాలనలో పదేపదే దాడులకు గురవుతున్న మన ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణకు ఆఖరి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రధాని మోదీ, బీజేపీ ప్రభుత్వ హయాంలో గత దశాబ్ద కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో గందరగోళం నెలకొందని మన్మోహన్ సింగ్ విమర్శించారు. నోట్ల రద్దు, లోపభూయిష్టమైన జీఎస్టీ విధానం, కోవిడ్ మహమ్మారి సమయంలో ఆర్థిక వ్యవస్థను సరిగా నిర్వహించలేకపోవడంతో పరిస్థితి దయనీయంగా మారిందని, 6-7 ఏడు శాతం జీడీపీ వృాఎద్ధి అంచనా సరికొత్త సాధారణంగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో సగటు జీడీపీ వృాఎద్ధి ఆరు శాతానికి తగ్గిందని అన్నారు. కాంగ్రెస్-యూపీఏ హయాంలో దాదావు 8 శాతంగా వృాఎద్ధి ఉండేదని అన్నారు. ఇక నిరుద్యోగం, కట్టుతప్పిన ద్రవ్యోల్బణం తీవ్రమైన సమస్యలుగా ఆయన అభివర్ణించారు. ఇక దేశంలో రైతుల నిరసనలు, అసమానతలు, యువతకు ఉద్యోగాలు, అగ్నివీరులతో పాటు పలు అంశాలపై లేఖలో ఆయన స్పందించారు. భారత ఓటర్లు వీటన్నింటిని చూస్తున్నారు. ఈ అసమ్మతి శక్తుల నుంచి మన దేశాన్ని రక్షించండి అంటూ చివరిగా మన్మోహన్ కోరారు.

### అనుమతి లేకుండా సచివాలయం నుంచి

# ఏం తీసుకెళ్లొద్దు

### జీఏడీ ప్రత్యేక ఆదేశాలు

అమరావతి.. సాధారణ పరిపాలన శాఖ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. జూన్ 3న మంత్రుల పేషీలు, ఛాంబర్లను స్వాధీనం చేసుకుంటామని కార్యాలయ సిబ్బందికి సూచించింది. సచివాలయం నుంచి తమ అనుమతి లేకుండా ఎటువంటి పత్రాలు కానీ, వస్తువులు కానీ బయటకు తీసుకెళ్లొద్దంటూ ఆ ఆదేశాల్లో జీఏడీ పేర్కొన్నది. ప్రత్యేకించి మంత్రుల పేషీలు, ప్రభుత్వ శాఖల్లోని దస్త్రాలు, కాగితాలను తరలించేందుకు వీలు లేదంటూ అందులో స్పష్టం చేసింది. అదేవిధంగా వాహనాల తనిఖీలు నిర్వహించాల్సిందిగా సచివాలయ భద్రతను చూసే ఎస్పీఎఫ్ సిబ్బందిని ఆదేశించింది. జూన్ 3న మంత్రుల పేషీలకు తాళాలు వేస్తామని తెలిపింది.

ఆవిర్భావ వేడుకలకు కెసిఆర్ కు ఆహ్వానం

# మీరు తప్పకుండా రావాలి

### సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం!

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు హాజరు కావాలంటూ మాజీ సీఎం కేసీఆర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వాన లేఖ రాసినట్లు తెలుస్తోంది. ఆహ్వాన పత్రికను స్వయంగా కేసీఆర్ కు అందించాలని ప్రొటోకాల్ సలహాదారుకు సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు సమాచారం. జూన్ 2న ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించబోయే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.



## కె-పొటాష్ ద్రావణాలు వ్యవసాయ ఉత్పత్తిని పెంచుతున్నాయి

ఖమ్మం : తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాకు చెందిన అయోతిరామయ్య అనే రైతు జీవితం స్ఫూర్తిదాయకంగా మారింది. మిరప సాగులో కె-పొటాష్ అతనికి గొప్ప విజయాన్ని అందించింది. తనకున్న ఐదెకరాల పొలంలో మిర్చి సాగు చేసిన ఈ రైతు అనేక ఇబ్బందులకు గురయ్యాడు. ముఖ్యంగా కోత తర్వాత మిర్చి పగిలిపోయేది, దాని కారణంగా మార్కెట్ ధర తగ్గింది మరియు అయోతిరామయ్య సంపాదన కూడా తగ్గింది. ట్రాపికల్ ఆగ్రో ప్రతినిధిని కలవడంతో అయోతిరామయ్య జీవితం కొత్త మలువు తిరిగింది. ఈ ప్రతినిధి కె-పొటాష్ గురించి వారికి చెప్పారు, ఇది పంటల నాణ్యత మరియు దిగుబడిని పెంచడానికి విప్లవాత్మక ఉత్పత్తి. దాని ప్రయోజనాల గురించి తెలుసుకున్న తర్వాత, అయోతిరామయ్య దీనిని ప్రయత్నించాలని నిర్ణయించుకున్నాడు. కె-పొటాష్ ఉపయోగించిన తర్వాత అయోతిరామయ్య యొక్క మిరప మొక్కలు బాగా పెరగడం ప్రారంభించాయి. వారు రంగురంగుల మరియు ఏకరీతి పరిమాణపు మిరపకాయలను పొందడం ప్రారంభించారు, ఇది ఎక్కువ కాలం షెల్ఫ్ జీవితాన్ని కలిగి ఉంటుంది. మిరప మొక్కలు బలంగా మరియు తట్టుకోగలవు కాబట్టి ఇప్పుడు మిరప పగిలిపోయే సమస్య కూడా ముగిసింది.నేడు, అయోతిరామయ్య యొక్క అనుభవం వినూత్న వ్యవసాయ పద్ధతుల ప్రభావాన్ని ఉదాహరణగా చూపుతుంది. అతని పొలంలో కె-పొటాష్ విజయం దాని ప్రభావాన్ని రుజువు చేస్తుంది. సవాళ్లను అధిగమించడంలో మరియు స్థిరమైన వృద్ధిని సాధించడంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఎంత ప్రభావవంతంగా ఉన్నాయో ఇది చూపిస్తుంది. ఇప్పుడు తెలంగాణాలోని ఖమ్మం జిల్లా రైతులు అయోతిరామయ్యను స్ఫూర్తిగా తీసుకుని ఆమెలాగే కె-పొటాష్తో వ్యవసాయం చేసి విజయం సాధించాలన్నారు.

## రాయచోటి నియోజకవర్గంలో..

# ఈసారి జెండా పాతేదెవరు?

- **వైసీపీ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీకాంత్ రెడ్డి**
- **కూటమి నుంచి మండిపల్లి రాంప్రసాద రెడ్డి**





రాయచోటి ... నాలుగుసార్లు గెలిచిన ఎమ్మెల్యేకి ఈసారి గట్టి పోటీ తప్పదా? గడికోట గడియలు బద్దలు కొట్టే అవకాశం ఉందా? ప్రభుత్వ పథకాలకు జనం ఓటేస్తారా లేక అభివృాఎద్ధి వైపు మొగ్గు చూపుతారా అనేది ఉత్కంఠగా మారింది. రాయచోటి నియోజకవర్గంలో.. ఈసారి జెండా పాతేదెవరనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. రాయచోటి.. ఈ పేరు వినగానే టక్కున గుర్తొచ్చేది ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్రెడ్డి. గతంలో కాంగ్రెస్ నుంచి తర్వాత వైసీపీ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీకాంత్రెడ్డి.. సీఎం జగన్కు అత్యంత సన్నిహితుడిగా పేరుంది. ప్రభుత్వ విప్గా పనిచేసిన అనుభవంతో పాటు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం వైపే శ్రీకాంత్ చూస్తుండగా.. కూటమి నుంచి మండిపల్లి రాంపస్రాదడ్డి.. రాయచోటి స్థానాన్ని కైవసం చేసుకునేందుకు పావులు కదిపారు. హోరాహోరీగా సాగిన ఆ యుద్ధంలో విజేత ఎవరు అనేది.. ప్రస్తుతం హాట్ టాపిక్గా మారింది. రాజకీయ కుటుంబానికి చెందిన మండిపల్లి ఒక్కరికే.. వైసీపీ కోటను బద్దలు కొట్టే సామర్థ్యం ఉందని భావించిన టీడీపీ ఆయన్ను రంగంలోకి దించిందట. ఒకప్పుడు కడప జిల్లా రాజకీయ సంచలనాలకు కేంద్రంగా ఉన్న రాయచోటి.. ఇప్పుడు అన్నమయ్య జిల్లా కేంద్రంగా మారింది. రాజంపేట పార్లమెంట్ పరిధిలోకి వచ్చే రాయచోటి రాజకీయం ఎప్పుడూ రసవతరంగానే ఉంటుంది. 1955లో ఏర్పడిన నియోజకవర్గం నుంచి ఎక్కువసార్లు కాంగ్రెస్ పార్టీనే గెలిచింది. టీడీపీ సీనియర్ నేత సుగవాసి పాలకొండ్రాయుడు హవాతో.. కాంగ్రెస్ వెనకబడినా 2009లో సిట్టింగ్ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్రెడ్డి ఎంట్రీతో ఇక్కడ రాజకీయం మొత్తం మారిపోయిందనేది రాజకీయ నిపుణుల మాట. తొలిసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీకాంత్రెడ్డి.. జగన్కు అత్యంతసన్నిహితుడిగా పేరు తెచ్చుకున్నారు. అసెంబ్లీలో తనదైన శైలిలో వాదన వినిపించిన శ్రీకాంత్రెడ్డి అనతికాలంలోనే తనకంటూ ప్రత్యేకత స్థానం సంపాదించుకున్నారు. రాజశేఖర్రెడ్డి మరణం అనంతరం.. జగన్తోనే జతకట్టారు.

ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి 2012లో ఉపఎన్నికల్లో మళ్లీ వైసీపీ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టారు.అప్పటినుంచి వైసీపీలో కీలకనేతగా శ్రీకాంత్రెడ్డి వ్యవహరిస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లోనూ ఘనవిజయం సాధించి నియోజకవర్గంలో తనకు తిరుగులేదని శ్రీకాంత్ రెడ్డి నిరూపించుకున్నారనేది విశ్లేషకుల మాట. రాయచోటి నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 31 వేల 637 ఓట్లు ఉండగా.. గత రెండు ఎన్నికల్లోనూ 95 వేల పైచిలుకు ఓట్లను వైసీపీ సాధించింది. 2004లో ఇక్కడ నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన పాలకొండ్రాయుడు.. 2009లో శ్రీకాంత్రెడ్డి చేతిలో ఓటమి చెందారు. వృాఎద్ధాప్యం కారణంగా ఆయన రాజకీయాలకు దూరం అయ్యారు. తర్వాత కాలంలో పాలకొండ్రాయుడు తనయుడు సుగవాసి ప్రసాద్బాబు టీడీపీకి నాయకత్వం వహించినా.. శ్రీకాంత్రెడ్డిపై పట్టు సాధించలేకపోయారనేది స్థానికంగా వినిపించే మాట.

దీంతో రెడ్డప్పగారి రమేశడ్డిని టీడీపీ తెరపైకి తెచ్చింది. ఎన్నికల్లో ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో రమేష్.. వైసీపీ గూటికి చేరారు. నియోజకవర్గ కేంద్రాన్ని జిల్లా కేంద్రంగా మార్చడంతో శ్రీకాంత్రెడ్డి క్రేజ్బాగా పెరిగిందట. వైసీపీకి కంచుకోటగా మారిన రాయచోటిలో ఎలాగైనా గెలవాలనే టార్గెట్తో కొత్తనేతను.. టీడీపీ తెరపైకి తెచ్చిందట. ఎప్పటి నుంచో పార్టీనే నమ్ముకున్న నేతలను కాదని మండిపల్లి రాంపస్రాదడ్డి అవకాశం కల్పించారు.

ఈ వ్యవహారంతో తెలుగుతమ్ముళ్లలో కాస్త అసహనం ఉన్నా.. గెలుపే లక్ష్యంగా పార్టీ తీసుకున్న నిర్ణయం.. తమకు శిరోధార్యం అన్నట్లుగా ఎన్నికలు పూర్తి అయ్యాయి. మండిపల్లి రాంపస్రాద్ రెడ్డి రాజకీయ కుటుంబం నుంచి ఎంట్రీ ఇచ్చినా.. ఎమ్మెల్యే శ్రీకాంత్రెడ్డిని ఢీకొట్టడం అంత ఈజీ కాదనేది రాజకీయవర్గాల మాట. బలిజలు ఎక్కువగా ఉన్న రాయచోటి నియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల తరఫున అగ్రవర్ణాలకు చెందిన నేతలే పోటీ చేయటం ఆసక్తికరంగా మారింది. జనసేనతో పొత్తు ఉండటం వల్ల బలిజ ఓట్లతో లబ్ధి పొందవచ్చని టీడీపీ భావిస్తోంది. కానీ నియోజకవర్గంలో రెండు దశాబ్దాలుగా పాతుకుపోయిన శ్రీకాంత్రెడ్డిపై గెలుపు అంత సులువేమీ కాదని విశ్లేషకులు అంటున్నారట. టీడీపీలో అంతర్గత విభేదాల వల్ల అంతిమంగా వైసీపీకే మేలు జరిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోందట. దీంతో రాయచోటి కోటలో జెండా ఎవరు ఎగరవేస్తారని ఉత్కంఠ.. అటు అధికార వైసీపీతో పాటు ప్రతిపక్ష టీడీపీలోనూ నెలకొందట. మొత్తంమ్మీద ప్రజలు మార్పు కోరుకుంటే తప్ప.. శ్రీకాంత్రెడ్డిని రాయచోటిలో ఓడించటం అంత సులువైన విషయం కాదనే చర్చ సాగుతోంది. మరి.. ప్రజలు ఎవరిపక్షాన నిలిచారు అనేది తెలుసుకోవాలంటూ మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## సార్ మీ ఆరోగ్యం ఎలా ఉంది?

### చుక్కా రామయ్యకు సీఎం పరామర్శ




హైదరాబాద్ : మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. కొంత కాలంగా అనారోగ్యంతో చుక్కా రామయ్య బాధపడుతుండడంతో గురువారం సాయంత్రం విద్యానగర్ లోని ఆయన నివాసానికి సీఎం రేవంత్ రెడ్డి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి రామయ్య పెద్ద కుమార్తెను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామయ్యను సీఎం సన్మానించారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు రావాలంటూ ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనంతరం పరిపాలన విషయమై రామయ్యతో మాట్లాడారు. తమ పాలన ఎలా ఉందో చెప్పాలంటూ రామయ్యను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సలహాలు, సూచనలు ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం కోరారు. తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు చుక్కా రామయ్యతో తనకున్నటువంటి అనుబంధాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఎమ్మెల్సీ మహేశ్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మల్లు రవితోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## పోస్టల్ బ్యాలెట్లపై

# సీఈవో ఆదేశాలు కరెక్టే

- **వైసీపీ అభ్యంతరాలు తోసిపుచ్చిన సీఈసీ**
- **ఈసీకి ఈ మెయిల్ ఫిర్యాదు పంపిన ఎంపీ నిరంజన్ రెడ్డి**
- **హైకోర్టులో వైసీపీ లంచ్ మోషన్ పిటిషన్**



అమరావతి : పోస్టల్ బ్యాలెట్స్ విషయంలో వైసీపీ నేతలు వ్యక్తం చేసిన అభ్యంతరాలను కేంద్ర ఎన్నికల సంఘం తోసివుచ్చింది. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో వైసీపీ అభ్యంతరాలపై ఈసీ రిప్లై ఇచ్చింది. డిక్లరేషన్ పై గెజిటెడ్ అధికారి సంతకం మాత్రమే ఉండి, సీల్, హోదా లేకపోయినా ఆ ఓటు చెల్లుతుందని ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పష్టం చేస్తూ లేఖ పంపింది. పోస్టల్ బ్యాలెట్లను వాలిడ్ చేయాలని రిటర్నింగ్ అధికారికి ఆదేశాలు జారీ చేసింది. ఏపీ సీఈవోకు లేఖ రాసిన కేంద్ర ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. వైసీపీ ఎంపీ నిరంజన్ రెడ్డి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విషయంలో ఏపీ ప్రధాన ఎన్నికల అధికారిఇటీవల ఇచ్చిన ఆదేశాలను వునఃసమీక్షించాలని వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు ఎస్.నిరంజన్ రెడ్డి సీఈసీకు బుధవారం ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. అటెస్టింగ్ అధికారుల నమూనా సంతకాలను సేకరించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేయడం వల్ల చెల్లుబాటు అయ్యే పోస్టల్ బ్యాలెట్లు తిరస్కరణకు గురవుతాయని, ఎన్నికల ప్రక్రియ సమగ్రతకు భంగం వాటిల్లుతుందని నిరంజన్ రెడ్డి ఫిర్యాదులో పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాలపై సంతకాలు చేసిన అటెస్టింగ్ అధికారుల నమూనా సంతకాల సేకరణకు సంబంధించి మే 25న జారీ చేసిన ఆదేశాలు గతంలో కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నాయని ఈసీఐ ఏర్పాటు చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా తక్షణమే సమీక్షించి వునఃసమీక్షించాలని కోరారు. ఆర్వో సంతకం ఉన్న పోస్టల్ బ్యాలెట్స్ చెల్లుబాటవుతాయి. 'ఫామ్ 13ఏపై ఆర్వో సంతకంతో పాటు అన్ని వివరాలు ఉండాలి. అలా ఉండి స్టాంప్ లేకపోయినా ఆ బ్యాలెట్ చెల్లుబాటు అవుతుంది. ఆర్వో సంతకంతో పాటు బ్యాలెట్ ధ్రువీకరించే రిజిస్టర్తో సరిపోల్చుకోవాలి. ఫామ్ 13ఏలో ఓటరు, ఆర్వో సంతకం, బ్యాలెట్ సీరియల్ నెంబర్ లేకుంటే వాటిని తిరస్కరించవచ్చు. అలాగే, పోస్టల్ బ్యాలెట్ పేపర్పై నిబంధనల ప్రకారం ఓటు నమోదు చేయకపోయినా, ఆ ఓటు తిరస్కరించవచ్చు.' అని ఈసీ పేర్కొంది. పోస్టల్ బ్యాలెట్ను తిరస్కరించాల్సిన పరిస్థితి వస్తే లోపలి కవర్ తెరవకుండా తిరస్కరించాలని, అది కూడా ఫారం-13ఏలోని డిక్లరేషన్, ఫారం-13సీ లోని కవర్ బీ లోపల కనిపించని పక్షంలో తిరస్కరించవచ్చంటూ ఈసీ సూచించింది. అలాగే డిక్లరేషన్పై ఓటర్లు సక్రమంగా సంతకం చేయకపోయినా, లోపభూయిష్టంగా ఉన్నా తిరస్కరించవచ్చని తెలిపింది. అంతేతప్ప ఆర్వో సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకి సంబంధం లేదని స్పష్టం చేసింది. సీఈసీ అభ్యంతరాలను తోసివుచ్చినట్లుగా తెలియడంతో వైసీపీ వెంటనే హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. నిబంధనలు ఒక్క ఏపీకే అమలు చేస్తున్నారని వైసీపీ ఆరోపిస్తోంది.

## 9వ టీ20 వరల్డ్ కప్ పోటీలకు

# సర్వం సిద్ధం

- **జూన్ 2 నుంచి 29 వరకు టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్**
- **సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న అమెరికా, వెస్టిండీస్ దేశాలు**
- **టోర్నీ తొలి మ్యాచ్ లో అమెరికా, కెనడా ఢీ**
- **జూన్ 5న ఐర్లాండ్‌తో మొదటి మ్యాచ్ ఆడనున్న టీమిండియా**
- **భారత్‌లో స్టార్ స్పోర్ట్స్, డిస్నీ హాట్ స్టార్‌లో లైవ్**




పురుషుల 9వ ఐసీసీ టీ20 వరల్డ్ కప్ కు సర్వం సిద్ధమైంది. ఈ మెగా ఈవెంట్ జూన్ 2న అమెరికా గడ్డపై ప్రారంభం కానుంది. డలాస్ లోని గ్రాండ్ ప్రయరీ స్టేడియంలో జరగనున్న ఇనాగరేషన్ మ్యాచ్ లో ఆతిథ్య అమెరికా, కెనడా జట్లు తలపడుతున్నాయి. ఈ వరల్డ్ కప్ టోర్నీకి అమెరికా, వెస్టిండీస్ దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. టీ20 వరల్డ్ కప్ టోర్నీలు 2007 నుంచి నిర్వహిస్తుండగా, మొట్టమొదటి టోర్నీలో టీమిండియా విజేతగా నిలిచింది. ఈసారి వరల్డ్ కప్ లో టీమిండియా టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా ఉంది. ఈ టోర్నమెంట్ లో టీమిండియా తన తొలి మ్యాచ్ ను జూన్ 5న ఐర్లాండ్ తో ఆడనుంది. అమెరికాలోని 3 వేదికలు, వెస్టిండీస్ లోని 6 వేదికల్లో వరల్డ్ కప్ మ్యాచ్ లు నిర్వహించనున్నారు. మొత్తం 9 వేదికల్లో 55 మ్యాచ్ లు జరగనున్నాయి. జూన్ 26న ట్రినిడాడ్ లో తొలి సెమీఫైనల్, జూన్ 27న గయానాలో రెండో సెమీఫైనల్... ఫైనల్ మ్యాచ్ జూన్ 29న బార్బడోస్ లో జరగనున్నాయి. ఈసారి వరల్డ్ కప్ లో మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 20 జట్లు పాల్గొంటున్నాయి. ఈ 20 జట్లలో 10 జట్లు వరల్డ్ కప్ టోర్నీలో తమ తొలి మ్యాచ్ లను అమెరికా గడ్డపై ఆడనున్నాయి. ఈ మ్యాచ్ లకు లాడర్ హిల్, డాలస్, న్యూయార్క్ నగరాల్లోని స్టేడియంలు వేదికగా నిలవనున్నాయి. ఇక, అన్నిటికంటే ముఖ్యమైన అంశం... టీమిండియా-పాకిస్థాన్ మ్యాచ్! దాయాదులు వరల్డ్ కప్ లో తలపడుతున్నారంటే ఆ కిక్కే వేరు! వరల్డ్ కప్ లో ఈ రెండు జట్లు గ్రూప్-ఏలో ఉన్నాయి. జూన్ 9న ఈ రసవత్తర సమరం జరగనుంది. భారత్, పాక్ మ్యాచ్ కు లాంగ్ ఐలాండ్ లోని నాసావ్ కౌంటీ స్టేడియం వేదికగా నిలవనుంది. కాగా, ఈసారి టోర్నీలో మొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. ఒక్కో గ్రూపులో ఐదేసి జట్లు ఉంటాయి. ఒక్కో గ్రూపు నుంచి మెరుగైన ప్రతిభ చూపి టాప్-2లో నిలిచిన రెండు జట్లు సూపర్-8 దశకు అర్హత పొందుతాయి. సూపర్-8 దశలో పాయింట్ల పట్టికలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచే జట్లు సెమీఫైనల్స్ కు చేరుకుంటాయి.

జట్లు-గ్రూప్ లు...

గ్రూప్-ఏ: టీమిండియా, పాకిస్థాన్, అమెరికా, ఐర్లాండ్, కెనడా

గ్రూప్-బి: ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, స్కాట్లాండ్, నమీబియా, ఒమన్

గ్రూప్-సి: న్యూజిలాండ్, వెస్టిండీస్, ఆఫ్ఘనిస్థాన్, ఉగాండా, పాపువా న్యూ గినియా

గ్రూప్-డి: దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, నేపాల్

కాగా, లీగ్ దశలో టీమిండియా ఆడే మ్యాచ్ లన్నీ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభం అవుతాయి. భారత్ లో ఈ టీ20 వరల్డ్ కప్ టోర్నీని స్టార్ స్పోర్ట్స్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. ఇంగ్లీషుతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, తమిళ్ వంటి ప్రాంతీయ భాషల్లోనూ మ్యాచ్ లైవ్ టెలికాస్ట్ అందించనుంది. ఇక, డిస్నీ హాట్ స్టార్ లో వరల్డ్ కప్ ను లైవ్ స్ట్రీమింగ్ ఇవ్వనున్నారు.



# దర్యాప్తు అధికారుల్ని మార్చండి

## హైకోర్టులో పిన్నెల్లి పిటిషన్

- **నోటీసులు జారీ చేసిన ధర్మాసనం**
- **తనపై కొంత మంది కుట్ర చేస్తున్నారని ఆరోపణలు**
- **ముందస్తు బెయిల్‌పై ఉన్న పిన్నెల్లి**
- **పిన్నెల్లిపై పూర్తి స్థాయి నిఘా పెట్టిన ఈసీ**
- **కోర్టు షరతుల మేరకు నర్సరావుపేటలో ఓ హొటల్లో ఉంటున్న పిన్నెల్లి**

నర్సారావు పేట : ఎమ్మెల్యే పిన్నెల్లి తనపై నమోదైన కేసుల్లో దర్యాప్తు అధికారుల్ని మార్చాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో ఐజీ సహా కొందరు పోలీస్ అధికారులు తమను టార్గెట్ చేసి ఏకపక్షంగా వ్యవహరించారని పిటిషన్ లో పేర్కొన్నారు. మాచర్లలో అల్లర్ల తర్వాత వైసీపీ క్యాడర్ పైనే కేసులు పెట్టారు తప్ప మా ఫిర్యాదులు పట్టించుకోవటం లేదని పిన్నెల్లి పిటిషన్ లో హైకోర్టు దృాఎష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 13, 14 తేదీల్లో అల్లర్లు జరిగితే 23వ తేదీన బెయిల్ వచ్చాక పోలీసులు కొత్త కేసులు పెట్టారని పిన్నెల్లి ఆరోపించారు. సదరు అధికారులపై చర్యలు తీసుకుని విచారణ అధికారులుగా వేరే వారిని నియమించాలని కోరారు. ప్రస్తుతం పిన్నెల్లి ముందస్తు బెయిల్ పొందారు. తనపై నమోదైన అన్ని కేసుల్లో షరతుల బెయిల్లు పొందారు. నర్సరావుపేటలో ఉండి ప్రతి రోజూ పల్నాడు ఎస్పీ కార్యాలయంలో సంతకం పెడుతున్నారు. కోర్టు షరతుల మేరకు గురుజాల కోర్టు లో పాస్పోర్టు అప్పగించారు. రెంటచింతల మండలం పాల్వాయిగేటు గ్రామంలో ఈవీఎంను ధ్వంసం కేసు, టీడీపీ ఏజెంట్ నంబూరు శేషగిరిరావుపై హత్యాయత్నం, మహిళ నాగశిరోమణిపై దుర్భాషలాడడం, కారంవూడిలో అలర్లు, సీఐ నారాయణస్వామిపై దాడి ఘటనల్లో బాధితుల ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే పిన్నెల్లిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు . పిన్నెల్లి కదలికలపై పూర్తిస్థాయిలో ఈసీ పూర్తి నిఘా ఉంచింది. ఆయన కదలికలను అనుక్షణం గమనిస్తోంది.ఏ విధమైన నేరకార్యకలాపాల్లో జోక్యం చేసుకోవద్దని, నేర ఘటనలను వునరావృతం చేయవద్దని పిన్నెల్లిని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆయన కేవలం హోటల్కే పరిమితం అయ్యారు. నరసరావుపేట దాటొద్దని కోర్టు ఆంక్షలు విధించడంతో పిన్నెల్లి సొంత నియోజకవర్గానికి వెళ్లే పరిస్థితి కూడా లేకపోయింది. దీంతో అక్కడి వైసీపీ నేతలు నరసరావుపేట వచ్చి ఆయన్ను కలుస్తున్నారు. కౌంటింగ్ ఏజెంట్ల నియామకంపై చర్చిస్తున్నారు. కోర్టు విధించిన షరతులను ఉల్లంఘిస్తే తగిన చర్యలు తీసుకోవచ్చని పోలీసులకు తెలిపింది. జిల్లాలో శాంతి భద్రతల సమస్యలను సృాఎష్టించొద్దని పిన్నెల్లికి సూచించింది. అనుచరులను నియంత్రించే బాధ్యత పిన్నెల్లి తీసుకోవాలని తేల్చిచెప్పింది. కేసుల గురించి మీడియాతో మాట్లాడవద్దని, సాక్షులను ప్రభావితం చేయవద్దని సూచించింది. ఈ షరతుల కారణంగా పిన్నెల్లి మీడియాతో కూడా మాట్లాడటం లేదు.

## 3న మంత్రుల పేషీలు స్వాధీనం

### ఏపీ జీఏడీ కీలక ఆదేశాలు

అమరావతి : రాష్ట్రంలో మరో 5 రోజుల్లో జూన్ 4న కౌంటింగ్ జరగనున్న వేళ ఏపీ సాధారణ పరిపాలన శాఖ గురువారం మంత్రుల పేషీలకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేసింది. జూన్ 3న మంత్రుల పేషీలు, ఛాంబర్లు స్వాధీనం చేసుకుంటామని తెలిపింది. ఈ మేరకు కార్యాలయ సిబ్బందికి ఆదేశాలిచ్చింది.

అలాగే, సచివాలయం నుంచి తమ అనుమతి లేకుండా ఎలాంటి పత్రాలు, వస్తువులు తీసుకెళ్లొద్దని స్పష్టం చేసింది. ప్రత్యేకంగా మంత్రుల పేషీలు, ప్రభుత్వ శాఖల్లోని దస్త్రాలు, కాగితాలు తరలించేందుకు వీల్లేదని ఆదేశాల్లో పేర్కొంది. ఈ క్రమంలో వాహన తనిఖీలు చేయాలని సచివాలయ భద్రతను పర్యవేక్షించే ఎస్పీఎఫ్ సిబ్బందికి నిర్దేశించింది. జూన్ 3లోగా మంత్రుల పేషీలకు తాళాలు వేస్తామని.. ఆ లోపే వాటిని ఖాళీ చేయాలని సూచించింది. జూన్ 4న ఫలితాల అనంతరం కొత్త ప్రభుత్వం కొలువు దీరనుండడంతో స్వాధీన ప్రక్రియను జీఏడీ ప్రారంభించింది.

## వైసీపీ కవ్వింపు చర్యలు, జనసైనికులు జాగ్రత్త

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైసీపీ పరాజయం అంచున ఉందా? ముమ్మాటికీ అవుననే అంటున్నారు జనసేన కేడర్. తాజాగా నాగబాబు పార్టీ కేడర్కు ఇస్తున్న సూచనలే ఇందుకు కారణంగా చెబుతున్నారు. పోలింగ్ రోజున ఏ విధంగా జరిగిందో చూశామని, ఫలితాల రోజు ఎట్టి పరిస్థితుల్లోనూ రియాక్ట్ కావద్దని సూచన చేశారు. ఉన్నట్లుండి నాగబాబు.. కేడర్కు ఎందుకు సూచన చేశారు? దాడుల విషయమై ఆ పార్టీకి ఏమైనా సంకేతాలు వచ్చేయా? ఇదే చర్చ జోరందుకుంది. ఎన్నికల కౌంటింగ్కు నాలుగు రోజులు మాత్రమే ఉంది. దీంతో అన్ని పార్టీలు తమతమ కార్యకర్తలను అలర్ట్ చేశాయి. ఓడిపోయిన పార్టీ కార్యకర్తలు ఆవేశంతో దాడులకు తెగబడే అవకాశముంది. ఎన్నికల పోలింగ్ రోజు పరిస్థితులను గమనించిన జనసేన నేత నాగబాబు, పనిలో పనిగా కార్యకర్తలను సూచన చేశారు. ఓటమి భయంతో వైసీపీ దాడులకు తెగబడే అవకాశం ఉందన్నారు. కూటమి నేతలు, కార్యకర్తలు, జనసైనికులు, పిఠాపురం ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. వైసీపీ పరాజయం అంచుల్లో ఉందని, ఓట్ల లెక్కింపు సమయంలో సంయమనం పాటించి ఈసీకి సహకరిద్దామం టూ ఓ వీడియోను విడుదల చేశారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిద్దామని, పోలీసులు, ఈసీకి సహకరించారని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో నాగబాబు, ఈ విధంగా సూచన చేయలేదని అంటున్నారు. 10 రోజుల కిందట ఎన్నికల సంఘం కీలకమైన నియోజకవర్గాల్లో బలగాలు మోహరించింది. అధికార- విపక్ష కార్యకర్తల మధ్య దాడులు జరిగే అవకాశముందని భావించి సమస్యాత్మకమైన ప్రాంతాల్లో పోలీసులను రంగంలోకి దింపింది. ఉమ్మడి గుంటూరు, అనంతపురం, చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాలు ఉన్నాయి. ముఖ్యంగా కాకినాడ, పిఠాపురం నియోకవర్గాల్లో గత ఎన్నికల సమయంలో దాడులు జరిగాయని అధికారులు గుర్తుచేశారు. ఈ క్రమంలో ముందుగా కేడర్ను నాగబాబు అప్రమత్తం చేశారని అంటున్నారు.

## సీఈవో మెమో వెనక్కి అంటే.. తప్పుచేసినట్లేకదా

అమరావతి: కేంద్ర ఎన్నికల సంఘం, ఏపీ ఎన్నికల సంఘాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఒత్తిడికి లొంగిపోయి పని చేస్తున్నాయన్నారు ఏపీ మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నేత పేర్ని నాని. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు విషయంలో ఎన్నికల సంఘం డబుల్ గేమ్పై, న్యాయస్థానాల్లో తాజా పరిణామాలపైనా ఆయన స్పందించారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా నిబంధనలను మీరారు. స్టాంప్ వేయకపోయినా.. డిజిగ్నేషన్ లేకపయినా ఫర్వాలేదని మెమో జారీ చేశారు. చట్టాన్ని మీరి మరి రూల్స్ తయారు చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం దృాఎష్టికి తీసుకెళ్లినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు.అందుకే మేం కోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశాం. దేశంలో ఎక్కడా లేని రూల్స్ ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తున్నారు. తాను ఇచ్చిన మెమోను వెనక్కి తీసుకుంటున్నట్లు సీఈవో ఎంకే మీనా కోర్టుకు తెలిపారు. మెమో వెనక్కి అంటే.. ఆయన తప్పు చేసినట్లే కదా. ఆ మెమోను ఈసీ సమర్థించడం అన్యాయం. కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన వెసులుబాటుపై కోర్టులో పోరాడుతున్నాం. కచ్చితంగా న్యాయం గెలిచి తీరుతుంది. చంద్రబాబు, బీజేపీ ఎన్ని కుయుక్తులు పన్నినా న్యాయస్థానంలో గెలుపు ధర్మానిదే . బీజేపీ ఒత్తిడికి లొంగిపోయే అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఎన్నికల సంఘాలు పని చేస్తున్నాయి. ఈ సంగతి ఎప్పటి నుంచో చెబుతున్నాం. టీడీపీ తప్పులపై ఆధారాలతో సహా మేం ఫిర్యాదు చేసినా ఈసీ పట్టించుకోలేదు. అదే ఈనాడు, ఆంధ్రజ్యోతి పేపర్లలో వార్తలు వస్తే చాలూ.. వైఎస్సార్సీపీ నేతలపై కేసులు పెడుతున్నారు. టీడీపీపై పొరపాటున కేసులు పెడితే ఆ జిల్లా కలెక్టర్లను, ఆర్వోలను బెదిరిస్తున్నార.. వైఎస్సార్సీపీపై సాధ్యమైనంత వరకు ఎక్కువ కేసులు పెట్టాలని ఆదేశాలు ఇస్తున్నారు. టీడీపీ, బీజేపీలపై కేసులు పెట్టొద్దనే సంకేతాలిస్తున్నారు అని ఆరోపించారాయన.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
31 మే 2024



సంపాదకీయం
editpage@suryaa.com

ఈ మధ్యకాలంలో కర్ణాటక ప్రభుత్వం అల్ట్రా స్కానింగ్ గది లోకి గర్భిణులతో పాటు వచ్చే అటెండర్స్ ను నిషేదిస్తూ సర్క్యూలర్ జారీ చేయడం ఎంతైనా శుభ పరిణామం ,హర్ష ణీయం.ఎందుకంటే అటెండర్స్ రూపంలో అల్ట్రా స్కానింగ్ గది లోకి వచ్చి వీడియో తీసి మరీ లింగ నిర్ధారణ చేయడమే కాదు,తద్వారా మహిళ కడుపులో వున్నది ఆడపిల్ల అని తేలితే నిర్ధాక్షిణ్యంగా అబార్షన్ చేయిస్తుండటం అత్యంత ఆందోళ నకరమైన విషయం.ఇక 2011 లెక్కల ప్రకారం కశ్మీర్,హర్యానా,మహారాష్ట్ర రాష్ట్రాలలో 120 మంది అబ్బాయిలకు కేవలం 100 మందే

## భృణ హత్యలు అత్యంత పైశాచికం

అమ్మాయిలు వున్నారు. ఇలాంటి దారుణ పరిస్థితి ప్రస్తుత సమాజంలో వున్న నేటికీ ఒడిశా,కర్ణాటక రాష్ట్రాలలో లింగ నిర్ధారణ జరిపించి మరీ ఆడ పిల్లలను ఏ మాత్రం జాలి, దయ, కరుణ లేకుండా వారిని మహిళ కడు పులోనే చిద్రం చేస్తున్న కడు దయనీయ పరిస్థితిని చూస్తే మానవత్వం వున్న ప్రతి ఒక్కరి హృదయాలు తీవ్రంగా గాయపడటం, క్షోభిం చడం తథ్యం.అయితే సింగపూర్,థాయిలాండ్, దుబా య్ దేశాలలో లింగ నిర్ధారణ చేయడం నేరం కాకపోవడంతో తీరా ఈ బలహీనతను ఆధారంగా చేసుకొని పైశాచిక,రాక్షస,దుర్మార్గపు ప్రవృత్తి గల కొందరు ఒక రాకె ట్ లాగా ఏర్పడి ఆ వీడియోలను ఈ దేశాలలోని వైద్యులకు పంపించి మరీ లింగ నిరా ధరణ చేయించి ఆ తర్వాత అబార్షన్ చేయిస్తున్నారు అంటే ఎంతటి వికృత, అమానుష చేష్టలు ప్రస్తుత సమాజంలో పొడచూపుతున్నాయో ఒక్కసారి మనం వింటేనే మన ఒళ్ళు తీవ్ర గగుర్పాటుకు,మానసిక వేద నకు గురవ్వడం తథ్యం. తాజాగా మాండ్యాలో ఇలా ంటి అపాయ కరమైన,అనారోగ్యకరమైన, అనాగ రికమైన రాకెట్ ను పోలీసులు చేదించి పట్టుకోవ డంతో తీగ లాగితే డొంకంత కదిలినట్లు ఈ విష యంలో పోలీసు డిపార్ట్మెంట్ వారు దేశవ్యాప్తంగా కూడా గట్టి నిఘా ఉంచడంతో ఇక చేసేదేమిలేక సమస్య అత్యంత జటిలం కావడంతో కర్ణాటక ప్రభు త్వం సత్వ రమే ఈ అంశంపై కొత్త సర్క్యూలర్ జారీ చేసింది, కోరడా గుళిపించింది. ఏదిఏమైన ఆడపిల్లలు చదువులో అద్భుతంగా రాణిస్తున్న,ఉపాధి అవకాశాలు పొందుతున్న, క్రీడల్లో పథకా లతో మెరుస్తున్న,ఉన్న తోద్యోగాలు చేస్తున్న ఇంకా జ్ఞానోదయం కాని కొంతమంది తల్లిదండ్రులు అవివే కంతో, మూర్కత్వం తో, మూఢ నమ్మకాలతో, వితండ వాద వైఖరితో సుపు త్రుడే కావా లని పగటి కలలు కనడం అత్యంత దౌర్భాగ్యం, పైగా ఇది కొంతమంది మానవాళి యొక్క ఉన్మాదంతో కూడుకు న్న వైఖరి కూడా. ఏమైనా (పిసిపిఎన్ డిటి) ప్రీ కన్సెప్షన్ అండ్ ప్రీ నాట ల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్-యాక్ట్ 1994 (లింగ నిర్ధారణ నిషేధ చట్టం) కింద లింగ నిర్ధారణ చేయించేవారికి గరిష్టంగా 5 సంవత్సరాల కారాగార శిక్ష,లక్ష జరిమా నా ఉన్నప్ప టికీ లెక్కబెట్టని కొందరు ప్రభుద్దులు దొంగచాటున ఈ అత్యం త జుగుస్సకరమైన తంతు కార్యక్రమాన్ని ఇంకను నిర్వహిస్తు ఒడటం ఈ ప్రజా స్వామ్యానికి సంబంధించి అత్యంత ఆక్షేపణీయం. ఇది బాగా గ్రహించి అవగాహన చేసుకున్న కర్ణాటక ప్రభు త్వం ఈ లింగ నిర్ధారణ చట్టం అమలులో భాగంగా రేడి యో లిజిస్ట్ లు, గైనకాలజిస్ట్ లతో ఒక వర్క్ షాప్ జరిపి వారు సూచించిన విలువైన సలహాలను పరిగ ణలోకి తీసుకోని ఎలాగైనా ఈ లింగ నిర్ధారణ అనే దుచ్చర్యను,చాప కింద నీరులా పాకిపోతున్న ఈ అప్ర జాస్వామిక దుందుడుగు వైఖరి ని శాశ్వతంగా నిర్మూలి ంచడానికి కర్ణాటక ప్రభుత్వం తీవ్ర కసరత్తు జరుపుతు ఒడటం ఎంతైనా అభినందనీయం.పైగా ఇలాంటి అ త్యంత క్లిష్టమైన బాధ్యతను భుజస్కందా లకు ఎత్తు కోవాల్సిన గురుతర బాధ్యత ముమ్మాటికీ కర్ణా టక రాష్ట్ర ప్రభుత్వంపై వుంది అనడంలో ఎలాంటి సందే హానికి తావులేదు.భృణ హత్యలను అంతం చేద్దాం! ఒక అత్యంత ఆరోగ్యకరమైన, అందరికి ఆమో దయో గ్యమైన ప్రజాస్వామ్యాన్ని మనమంతా ఏర్పాటు చేసుకుందాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కేసీఆర్ చేయించిన ట్యాపింగ్‌కు అధికారులు బలి

- మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేసి అడ్డంగా బుక్కయిన అయిన అధికారులు
- తప్పని తెలిసి తప్పుచేసి బుక్కవుతున్న అధికారులు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో అడ్డంగా బుక్కైన అధికారులు
- మాజీ టాస్క్ ఫోర్స్ డిసిపి రాధా కిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావు, ఏసిపి ప్రణీత్ రావు,సి ఐ గట్టు మల్లు
- గత ప్రభుత్వంలో బెదిరించి అడ్డంగా సంపాదించిన సిసిఎస్, ఎసిపి ఉమామహేశ్వరరావు
- "నేను ఉన్నాను.. నేను విన్నాను.." కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ కేసీఆర్

విద్య వెంకట్, తెంగాణ బ్యూరో
9391618181

అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ నేతలు చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులచే అధికార దుర్వినియోగాన్ని చేస్తూ పాలకులు చేసిన పాపానికి అధికారులు బలవుతున్నారు. 30 ఏళ్ల సర్వీసులో సమర్ధవంతమైన అధికారులుగా గుర్తింపు తెచ్చుకున్న అధికారులు సైతం గత ప్రభుత్వ పెద్దల సూచనతో అప్రతిష్ట పాలయ్యారు. మాజీ టాస్క్ ఫోర్స్ డిసిపి రాధా కిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావు వారి పూర్వ సర్వీసులో క్రమశిక్షణతో పేరు తెచ్చుకున్నారు. ఫోన్ టాపింగ్ కేసులో ఇరుక్కొని గతం ఎంతో ఘన కీర్తి ప్రస్తుతం అపకీర్తిగా మారారు. అంతా చట్టవిరుద్ధమని తెలుసు అయినా సరే చేశామని నిందితులు ఒప్పుకుంటున్న పరిస్థితి. ఫోన్ ట్యాపింగ్ సమాచారం ఆధారంగా టాస్క్ఫోర్స్ డీసీపీ హోదాలోని రాధాకిషన్ రావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి.. వివిధ కంపెనీలకు చెందిన డబ్బుతో పాటు ప్రతిపక్ష పార్టీల డబ్బును సీజ్ చేయించిన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల టైంలో పోలీసు తనిఖీల్లో దాదాపు 350 కోట్ల రూపాయల క్యాష్ సీజ్ చేశారు. ఇందులో ఎక్కువమొత్తం హవాలాకు సంబంధించినదే. మూడువందల కిలోల బంగారం, 1000 కిలోల వెండి కూడా స్వాధీనం చేసుకున్నారు. హవాలా రూట్ లో వెళ్లే వారినే ప్రణీత్రావు టీం టార్గెట్ గా చేసుకుందని పోలీసులు అనుమానించారు. హవాలా డబ్బు విషయంలో ఎవరూ ఫిర్యాదు చేయరని భావించడమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. చేసిన పాపాలు ఎప్పటికైనా బయటపడుతాయి. తప్పులు ఏ రూపంలోనైనా బయటకు వస్తాయి. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ పుట్ట బద్దలైంది. అంతా సీక్రెట్ గా చేశామని వాళ్లు అనుకున్నారు. సీన్ కట్ చేస్తే అంతా ఓపెనప్ అయిపోయింది. దాయడానికి, దాచుకోవడానికి ఏమీ లేదు. అందుకే వాంగ్మూలాల్లో ఉన్నది ఉన్నట్లు చెప్పేస్తున్నారు. తెలంగాణలో రాజకీయంగా తిరుగు ఉండకూడదు అనుకున్నారు. బీఆర్ఎస్ ను పై స్థానంలో నిలపాలన్న టార్గెట్ తోనే పని చేశారు. తన మన అనే తేడా లేదు. అందరినీ శాసించాలనుకున్నారు. కానీ ఆయన కత్తికి ఆయనే బలయ్యారు. పగోడిని, పక్కనోడిని వదలకుండా అందరి ఫోన్లు వినేశారు అపరమేధావి కేసీఆర్. అంతేకాదు. అలా చేస్తూనే పక్కదారిలో పార్టీ ఫండింగ్ కు కూడా తెరలేపారు. కోట్లకు కోట్లు డబ్బు కట్టలు పార్టీ అకౌంట్లో చేరేలా చేశారు. ఎందుకంటే ఇదంతా ఓ ఆర్గనైజ్డ్ గా జరిగింది. తవ్వితే లోతులన్నీ బయటపడుతున్నాయి. ట్యాపింగ్ చేయడం ప్రణీత్ రావు అండ్ కో పని. మరి వారికి టాస్క్ ఇవ్వడం మరో టీమ్ పని. ఫోన్ నెంబర్లు ఇవ్వడం, కనిపెట్టాలని చెప్పడం ఇదే కథ. సీన్ కట్ చేస్తే గ్రౌండ్ లో ఆపరేషన్ చేపట్టాలి కదా అందుకు నమ్మకమైన టాస్క్ ఫోర్స్ టీమ్ తో పక్కాగా దాడులు నిర్వహించి ప్రత్యర్థి పార్టీల డబ్బులు పట్టుకోవడం



ఇదే జరిగింది. అసలు ఈ కేసులో ఎక్కడో ఉన్న ఆఫీసర్లను ఒక చోటకు తీసుకొచ్చి ఓ పెద్ద స్కెచ్ గీశారు కేసీఆర్. అవును ఈ వ్యవహారంలో విచారణ ఎదుర్కొంటున్న నలుగురు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రభాకర్రావు గతంలో ఉమ్మడి నల్గొండ ఎస్పీగా పని చేస్తే సస్పెండెడ్ డీఎస్పీ ప్రణీత్రావు, ఏఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలు ఇదే నల్గొండ జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేశారు. తిరుపతన్న యాదగిరిగుట్టలో ఎస్ఐగా, భువనగిరిలో సీఐగా పని చేయగా, భుజంగరావు భువనగిరి ఏసీపీగా పనిచేశారు. ప్రణీత్ రావు బీబీనగర్, పోచంపల్లి పోలీస్స్టేషన్లలో ఎస్ఐగా పనిచేశారు. సో ఇవన్నీ లింకులు చక్కగా కుదిరి ఓ టీమ్ మాదిరిగా ఏర్పడ్డారు. ఆ తర్వాత కథ నడిపారంటున్నారు. ఎస్ఐబి, టాస్క్ఫోర్సును విచ్చలవిడిగా వాడేసి దందా సాగించారు. దేశవ్యాప్తంగా అందరి దృష్టిని మునుగోడు బైపోల్ ఆకర్షించింది. ఎందుకంటే దేశంలో ఏ బైపోల్ లోనూ పెట్టని ఖర్చు ఇక్కడ పెట్టారు. అడ్డూ అదుపూ లేదు. ప్రత్యర్థి పార్టీలను ఇదే ఫోన్ ట్యాపింగ్ తో కట్టడి చేశారు. వారి డబ్బులను సీజ్ చేశారు. అనుకున్న ఫలితం రాబట్టుకున్నారు. ఇదే కాదు చాలా చేశారు. సెలబ్రిటీలు, వీఐపీలు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు ఇలా ఎందరివో ట్యాప్ చేసి సెటిల్మెంట్లు చేశారు. కొన్ని సందర్భాల్లో డబ్బులు వసూలు చేశారు. సివిల్ తగాదాలను సెటిల్ చేశారు. ఓవైపు వాంగ్మూలాల్లో ఇంత తీవ్రమైన అంశాలు వెలుగులోకి వస్తుంటే.. మాజీ సీఎం కేసీఆర్ మాత్రం.. అదో టాపిక్కా అని సింపుల్ గా కొట్టి పారేస్తున్నారు. ఒక్కసారి రుచి మరిగితే అంతే సంగతి. ఎన్నికల వేళ డబ్బు కదలికలపై నిఘా పెట్టి, ప్రత్యర్థి పార్టీల నాయకుల డబ్బును సీజ్ చేయించడం మెయిన్ టార్గెట్ గా పని చేశారు. 2018 ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థికి చెందినవిగా చెబుతున్న రూ.70 లక్షల్ని స్వాధీనం చేసుకున్నారు. 2020 దుబ్బాక ఉప ఎన్నిక సమయంలో రఘునందన్ రావుకు పరిచయస్తులపై నిఘా ద్వారా సిద్ధిపేటలో ఒక చిట్ఫండ్ కంపెనీ యజమాని నుంచి కోటి రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. అటు 2022 మునుగోడు బైపోల్ టైంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిచయస్తులపై నిఘా పెట్టి సుమారు మూడున్నర కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకున్న విషయాలు వెలుగుచూశాయి. అదే సమయంలో ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి అవసరమయ్యే డబ్బును పోలీస్ టాస్క్ఫోర్స్ వాహనాల్లో ఈజీగా తరలించారు. ఇదంతా దేశ భద్రకు సంబంధించిన అంశం కానీ కేసీఆర్ వాటన్నింటిని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. సొంత పార్టీ నేతలను ఈ వ్యూహంతోనే కట్టడి చేశారు. ఇప్పుడు ఆయన ఉచ్చు ఆయనకే బిగుసుకునే స్టేజ్ కు వచ్చింది. సొంత పార్టీ నేతలు సైతం ఈ వ్యవహారాన్ని ఖండించలేకపోతున్నారు. ఇన్ డైరెక్ట్ గా కేసీఆర్ శిక్షకు అర్హుడనే అన్నట్లు ఉంది.. దాదాపుగా రాధాకిషన్ వాగ్మూలంలో ఈ వ్యవహారానికి కర్త, కర్మ, క్రియా కేసీఆర్ అనే నిందితులు చెప్పేశారు.. మరి రాజకీయ ప్రయోజనాల కోసం ఫోన్ ట్యాపింగ్ చేసిన కేసీఆర్ శిక్షార్హులే కదా. మొత్తంగా కేసీఆర్ కన్నుసైగల్లో ఎంత డబ్బు చేతులు మారింది.. ఎంత డబ్బులు ఆయన జేబులో వేసుకున్నారు అనేవి బయటికి తీయనున్నారు పోలీసులు సో ప్రస్తుతమున్న రాధాకిషన్ రావు స్టేట్మెంట్ తో రాజకీయ పార్టీ పెద్దలు ఆ పార్టీ ప్రతినిధులు మరికొందరు పోలీసు అధికారులు అడ్డంగా బుక్కవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే కేసీఆర్ అడ్డంగా బుక్కయ్యారు. ఈ దెబ్బతో బీఆర్ఎస్ కథ కంచికి చేరడం ఖాయమనే చెప్పాలి. లెట్స్ సీ ముమ్ముందు ఏం జరుగుతుంది అనేది వేచి చూడాల్సిందే. మరోవైపు గత ప్రభుత్వంలో సిసిఎస్ ఎసిపి గా పనిచేసిన ఉమామహేశ్వరరావు తనను అక్రమంగా నిర్బంధించి, తప్పుడు కేసు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారని బిజెపి నాయకుడు వడ్డేవల్లి శరన్ సింగపూర్ నుండి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు స్పందించి ఉమామహేశ్వర పై దృష్టి సారించారు. అంతేగాక ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తెలంగాణ సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావును ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఏసీపీ ఉమామహేశ్వరరావు నివాసంలో, ఆయనకు సంబంధించిన ప్రదేశాల్లో ఏకకాలంలో తెలుగు రాష్ట్రాల్లో ఎనిమిది చోట్ల ఏసీబీ సోదాలు నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన అక్రమార్జనకు సంబంధించిన ఆధారాలు సేకరించిన ఏసీబీ అధికారులు ఏసీపీ ఉమామహేశ్వరరావును ఆయన నివాసంలోనే అదుపులోకి తీసుకున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆయనను అరెస్ట్ చేశామని ఏసీబీ జేడీ సుధీంద్ర బాబు వెల్లడించారు. ఆయనను రేపు కోర్టులో ప్రవేశపెడతామని తెలిపారు. సోదాల్లో 17 ఆస్తులు గుర్తించామని, ఘట్ కేసర్ లో ఐదు ప్లాట్స్, శామీర్ పేటలో విల్లా గుర్తించామని చెప్పారు. ఏసీపీ ఉమామహేశ్వరరావుకు చెందిన రెండు లాకర్లు గుర్తించామని పేర్కొన్నారు. రూ.38 లక్షల నగదు, 60 తులాల బంగారం సీజ్ చేశామని చెప్పారు. ఇప్పటివరకు మార్కెట్ విలువ ప్రకారం రూ.3 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ జేడీ వివరించారు. ఇందులో భాగంగా ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నరని ఆరోపణ నేపథ్యంలో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. సాహితీ ఇన్ఫ్రా కేసుల విచారణ అధికారిగా ఉన్న ఉమామహేశ్వరరావు. అశోక్ నగర్ లో ఉమామహేశ్వరరావు ఇంట్లో సోదాలు చేపట్టారు. స్నేహితులు, బంధువుల ఇళ్లల్లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో పనిచేస్తున్న సమయంలో రియల్ టర్ మర్డర్ కేసులో సస్పెండ్ అయిన ఉమామహేశ్వరరావు సస్పెండ్ అయ్యారు. డబల్ మర్డర్ కేసులో డబ్బులు తీసుకుని కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించడంతో అప్పటి ఏసీపీ ఉమామహేశ్వర ను సస్పెండ్ చేశారు. అంతేకాక రియల్ ఎస్టేట్ వ్యాపారం సెటిల్మెంట్లలో కోట్లాది రూపాయలు వసూలు చేశారని ఆరోపణలు సైతం ఉన్నాయి. ఉమామహేశ్వరరావు పై విచారణ ప్రారంభించారు. అనంతరం ఆయనను రిమాండ్ సైతం తరలించారు.

# మార్పు దిశగా తెలంగాణ సమాజం?

- ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన నాటి పాలకులు
- సామాజిక, ఆర్థిక అసమానతలు ఎదుర్కొన్న సమాజం
- ఆధిపత్య వర్గాలనుంచి విముక్తి కోసం అనేక ప్రజా ఉద్యమాలు
- నీళ్లు, నిధులు, నియామకాల సాధనే లక్ష్యంగా మలి ఉద్యమం
- చైతన్య పూరిత తెలంగాణ సమాజంపై అనధికారిక నిర్బంధం

పాకాల శంకర్ గౌడ్.
9848377734.

భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన తెలంగాణ నేల నేడు హిందూ భావజాల ప్రభావాలకు లోనై వ్యక్తి పూజకు ప్రాధాన్యత ఇస్తూ మార్పును స్వాగతిస్తుంది.30 ఏండ్ల కింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వామపక్ష,విప్లవ ఉద్యమాల ప్రభావం చాలా ఉండేది. ముఖ్యంగా యువకులు వామపక్ష భావజాలాలకి ఆకర్షితులై విప్లవ ఉద్యమాల్లో చురుగ్గా పనిచేసి ప్రజల మన్నల్ని పొందేవారు. ప్రజల బాధల విముక్తి కోసం జరిగే ఆ పోరాటాలకు ప్రజల మద్దతు బలంగా ఉండేది. ప్రజల్లో వామపక్ష ఉద్యమకారుల పైన తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం, భరోసా ఉండేది.సమాజంలో అప్పుడు నెలకొన్న సామాజిక, ఆర్థిక అసమానతలు,ఆధిపత్య వర్గాల పీడనల నుండి విముక్తి కోసం అనేక ప్రజా ఉద్యమాలు రూపొందాయి.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలకి అనధికారికంగా సమాంతర ప్రజాపాలన చేసిన సందర్భాల్ని గతంలో మనం చూసాము. 1990-2000 మధ్య కాలంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వామపక్ష ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచివేసి,నిర్బంధాలను అమలు చేశాయి. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి చైతన్య పూరిత భావనలకు, ప్రజా ఉద్యమాలకు దూరం చేసింది నాటి రాజ్యం. మలిదశ తెలంగాణ ఉద్యమ ప్రారంభం, గ్రామ గ్రామాన జేఏసీల ఏర్పాటు,టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం జరిగాక నీళ్లు, నిధులు, నియామకాల సాధనే లక్ష్యంగా తెలంగాణ ప్రాంత మేధావి వర్గం, యువకులు, కవులు, కళాకారులు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని సబండవర్గాలను మేలుకొలిపి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరుబాట చేశారు.మిలియన్ మార్చ్,సకల జనుల సమ్మె తో అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేశారు. 2000 నుండి 2014 వరకు తెలంగాణ మలిదశ పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము. రాష్ట్రం సిద్ధించాక ఏర్పడిన నూతన ప్రభుత్వం ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ వచ్చింది. కానీ అప్పటివరకు చైతన్య పూరిత తెలంగాణ సమాజంపై అనధికారిక నిర్బంధాన్ని విధించింది.ప్రజా ఉద్యమాల వేదికైన ధర్నా చౌక్ ను ఎత్తేసింది.తెలంగాణ సమాజం తిండి లేకుండా భరిస్తుంది కానీ నిర్బంధాన్ని సహించదు,ఆధిపత్య భావజాలాన్ని బరించదు.విముక్తి కై పోరాడుతుంది. గత దశాబ్ది కాలంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో యువత నిరాశ నిస్పృహలకు లోనైంది.రాష్ట్రం ఏర్పడే నాటికి తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా టిఆర్ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు చురుగ్గా ఉండేవి.తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కాంగ్రెస్ పార్టీ ,తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బలహీనపడ్డాయి. అదే సమయంలో దేశవ్యాప్తంగా బిజెపి తన ప్రాభవాన్ని పెంచుకుంటూ వస్తుంది. తెలంగాణలోని యువకులు చైతన్యపూరిత్యా భావజాలానికి దూరమై నిరాశని నిస్పృహల్లో ఉన్న సంధి కాలంలో ఆర్ఎస్ఎస్ దాని అనుబంధం సంఘాలు బిజెపి, అఖిల భారత విద్యార్థి పరిషత్, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, సరస్వతి శిశు మందిర్, భారతీయ మజ్దూర్ యూనియన్, స్వదేశీ జాగరణ మంచ్ వంటి 21 అనుబంధ సంఘాలు రాష్ట్రంలో వాటి కార్యక్రమాలను గ్రామ గ్రామాన చేస్తూ భావజాల వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తూ ప్రజలతో మమేకం కావడం ప్రారంభంచింది. అదే సమయంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామిక ఉద్యమ సంఘాల పై ఉక్కు పాదం మోపి అనేక ప్రజా ఉద్యమాలను అణచివేసింది. వామపక్ష భావజాలంతో పనిచేస్తున్న కార్మిక, కర్షక, ఉపాధ్యాయ సంఘాల ఉనికిని ప్రశ్నార్థకం చేసింది. ఆ సమయంలో రాష్ట్రంలో ఏర్పడిన శూన్య వాతావరణాన్ని బిజెపి పార్టీ తన భావజాల వ్యాప్తికి అనుబంధ సంఘాలతో విశేషంగా కృషిచేసి గ్రామీణ ప్రాంతాల లో తన ఓటు బ్యాంకు పెంచుకునే ప్రక్రియ చేపట్టింది.చాప కింద నీరులా బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా యువతలో పట్టు సాధించడం మనం గమనించవచ్చు.గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తన ఓటు బ్యాంకు ని పెంచుకున్న తీరు గమనార్హం. బిజెపి పార్టీ తన సైదాంతిక భావజాలా వ్యాప్తికి ఈ సంది కాలాన్ని మంచిగా ఉపయోగించుకుంది. ఆ భావజాల వ్యాప్తి నిరోధానికి కృషి చేయాల్సిన వామపక్ష పార్టీలు, కార్మిక, కర్షక, ఉపాధ్యాయ ఉద్యమ సంఘాలు గత దశాబ్ద కాలంలో నాటి ప్రభుత్వం విధించిన నిర్బంధంలో ఉండిపోయాయి. టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పరోక్షంగా బిజెపి ఎదగడానికి దోహదం చేశాయి.ఒకవైపు బిజెపి ఉధృతంగా తన భావజాల వ్యాప్తి చేస్తూ తెలంగాణ సమాజంలో అత్యధికంగా ఉండే హిందూ సామాజిక వర్గంపై పట్టు సాధించడం కోసం గ్రామ గ్రామాల్లో హిందూ ఉత్సవాలను విగ్రహాల ప్రతిష్టాపనలను పార్టీ దాని అనుబంధం సంఘాలతో చేయించింది. అయోధ్య రాముని అక్షింతలు తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి చేరాయనడంలో అతిశయోక్తి లేదు.రాష్ట్రంలోబిజెపి పార్టీ మెల్లమెల్లగా ప్రజలకు చేరువైంది.దేశంలోనే తన సైద్ధాంతిక భావజాల వ్యాప్తికి సోషల్ మీడియా వినియోగంలో బిజెపి మొదటి స్థానం లో ఉంది.సోషల్ మీడియా ద్వారా యువకులు,మధ్యతరగతినీ తనకు అనుకూలంగా మార్చుకోవడం లో బిజెపి సఫలం అయిందని చెప్పవచ్చు.గతంలో ఉద్యమ భావజాలం, సామాజిక స్పృహ



చైతన్యపురిత భావజాలం కలిగిన తెలంగాణ ప్రజల్లో యువకులు, మధ్యతరగతి ఉద్యోగులు ప్రజలు నిదానంగా ఆ భావజాలానికి దూరమై బిజెపి సైతాంతిక భావజాలానికి దగ్గరయ్యారు. దశాబ్ద కాలంలో బిఆర్ఎస్ పార్టీ అనుసరించిన ప్రభుత్వ విధానాలు,ప్రజలకు అందుబాటులో లేకపోవడం,ఒకే సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ప్రభుత్వంపై ఏర్పడిన వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా మలుచుకుని అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.అసెంబ్లీ ఫలితాలు తర్వాత బి ఆర్ ఎస్ పార్టీ నుండి నేతలు వలస వెళ్లడం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాల వైఫల్యాలను (కాళేశ్వరం ప్రాజెక్ట్, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఫోన్ టాపింగ్ వంటివి) ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల బిఆర్ఎస్ పార్టీ పై ప్రజల్లో నమ్మకం తగ్గింది.ఇక మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గతంతో పోల్చుకుంటే బిజెపి తన ఓటు బ్యాంక్ ని చాలా పెంచుకునే అవకాశం ఉంది. బిఆర్ఎస్ ఓటు షేరింగ్ బిజెపి కి టర్న్ అవుట్ అయినట్టుగా క్షేత్ర స్థాయి పరిస్థితిని చూస్తే మనకు అవగతం అవుతుంది. ఏది ఏమైనా తెలంగాణ ఓటర్లలో కీలకమైన యువత, మధ్యతరగతి ఉద్యోగులు, మహిళల భావజాలంలో మార్పు వచ్చినట్టుగా స్పష్టంగా కనబడుతుంది.వామపక్ష భావజాలానికి,ప్రజా ఉద్యమాలకు పట్టుకొమ్మలైన గ్రామీణ ప్రజలు ఆ భావజాలానికి దూరం అయ్యారు.పట్టణ ప్రాంత మెజారిటీ ప్రజలు ఉద్యమాలకు,సామాజిక స్పృహ కు దూరమై, వ్యక్తి పూజ ప్రభావానికి లోనై బిజెపి కి అండగా నిలిచారు. ఇటు పల్లెల్లో , అటు పట్టణాల్లో బిజెపి పట్టు సాధించడం ప్రారంభించింది.గత పాలకులు,వామపక్ష భావజాల పార్టీలు,ప్రజా సంఘాలు,పౌర సామాజమే దీనికి బాధ్యులు.పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే ప్రజల మనోభావాలకు సంకేతాలు కానున్నాయి.గతంలో బిఆర్ఎస్,కాంగ్రెస్,వామపక్ష పార్టీలు తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో వారి అస్తిత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి.ఏది ఏమైనా పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి.ప్రజా సంఘాలు,వామపక్ష పార్టీలు ప్రజా ఉద్యమాలను నిర్మించడానికి మరింతగా చెమటోడ్చాల్సిన అవసరం ఉంది. ప్రజలతో మమేకమైతేనే పార్టీల అస్తిత్వం కొనసాగుతుంది.

# ఇజ్రాయెల్ రక్త దాహం తీరేదెన్నటికి?

- నెతన్యాహు చర్యకు సామాన్య పౌరులు బలి
- ఇప్పటికే స్మశాన వాటికను తలపిస్తోన్న 'గాజ '
- శరణార్ధి శిబిరం పై దాడి అమానుషం
- ఇజ్రాయెల్ చర్యలకు ఐరోపా దేశాలు కూడా భాగస్వాములే
- విశ్వ వ్యాప్తంగా 'గాజ 'కులభిస్తున్న మద్దతు

కనుమ ఎల్లారెడ్డి
93915 23027

దాదాపు ఏడు నెలల నుంచి సాగుతున్న ఇజ్రాయెల్ మా రణాహోమం ఆగేటట్లు కనపడటం లేదు. హమాస్ ను లక్ష్యం చేసుకుని ఇజ్రాయెల్ అక్కడ సామాన్య పౌరులపై దాడి చేయడం, తరువాత పొరపాటు చర్య అనడం దేనికి సంకేతమో అర్థం కాదు. ఇప్పటికే 'గాజ 'స్మశాన వాటికను తలపిస్తోంది. నెతన్యాహు చర్యకు సామాన్య పౌరులు గురి కావడం బాధాకరం. శరణర్థులపై దాడి చేయడం సహించరాని విషయం. ఈ విషయం లో ఐక్యరాజ్య సమితి చేతులు ఎత్తేసింది. కాల్పుల విరమణకు ఎన్ని విజ్ఞప్తిలు చేసినా ఇజ్రాయెల్ లో స్పందన లేదు. పైగా హమాస్ అంతం చేస్తామని పలుకుతోంది. ఇటీవల శరణార్థి శిబిరం పై ఇజ్రాయెల్ దాడిలో నలభై ఐదు మందికి పైగా మరణించటం ఎవరినైనా బాధకు గురి చేస్తుంది. గుండెలు పిండేసే సంఘటన ఇది. అది చూసే టర్కీ అధ్యక్షుడు ఎర్ట్ గన్ "ఐక్యరాజ్యసమితికి అసలు కాల్పులు ఆపాలనే సద్దుదేశం లేనట్లు ఉంది, దాని ఆత్మ చచ్చిపోయింది "అని వ్యాఖ్యానించడం చుస్తే ఇజ్రాయెల్ పై ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్ధమవుతుంది. నెతన్యాహు కు హృదయం లేదు అని టర్కీ పార్లమెంట్ లో తన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని బట్టి చుస్తే ఇజ్రాయెల్ పై ఎ ర్థో గన్ పూర్తి



వ్యతిరేకంగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఒక ప్రక్క పాలస్తినియులు మృతి పై అమెరికా విచారం వ్యక్తం చేస్తూనే, హమాస్ ను గట్టిగా మందలించే హక్కు ఇజ్రాయెల్ కు ఉందని, అయితే సామాన్య పౌరులకు ముప్పు కలిగించరాదు అని నర్మ గర్బంగా వ్యాఖ్య నించింది.అసలు అమెరికా గట్టిగా హెచ్చరిస్తే ఇజ్రాయెల్ఆ త్మ రక్షణలో పడుతుంది. అప్పుడు కాల్పులు చాలా వరకు తగ్గవచ్చు. ఇజ్రాయెల్ చర్యలకు ఐరోపా దేశాలు కూడ భాగస్వాములే అని ఎర్ టో గన్ చెప్పడం చుస్తే ఇజ్రాయెల్ కు బలం వచ్చినట్లు కనపడుతోంది.'గాజ 'లో అమానవీయ చర్యలు చోటు చేసుకోవడం, విశ్వ వ్యాప్తంగా గాజ కు మద్దతు పలకడం, ఇజ్రాయెల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ న్యాయస్థానం కూడ ఇజ్రాయెల్ ను హెచ్చరించింది. అయితే అంతర్జాతీయ ఆదేశాలు బుట్ట దాఖలు అయ్యాయి. ఒకవైపు ఐక్యరాజ్య సమితి ప్రయత్నాలు కూడ విఫలం అయ్యాయి. ఐక్యరాజ్య సమితి అంతా ఐదు దేశాలే శాసించడం, ముఖ్యంగా అమెరికా కను సన్నలలో అది మెలగడం దాని మెతక వైఖరి స్పష్టంగా కనపడుతోంది. 'గాజ 'లో మాములు పరిస్థితులు నెలకొనాలి అంటే అమెరికా చర్యలు, ప్రయత్నాలు ముఖ్యం. అమెరికానే, ఇజ్రాయెల్ ను కట్టడి చేయగలదు.అక్కడి మారణ హోమం చూసి విశ్వ వ్యాప్తంగా 'గాజ 'కు మద్దతు లభిస్తోంది. "ఆల్ ఐస్ ఆన్ రాఫా" వైపే దృష్టి సారిస్తున్నాయి. ప్రపంచ మద్దతు చూసైనా ఇజ్రాయెల్ లో మార్పు వస్తే మంచిది. లేకపోతే నెతన్యాహు ను కట్టడి చేయడం కష్టమే, అతని రక్తదాహం తో 'గాజ ' తడిసి పోయింది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా విషమించింది. ఇజ్రాయెల్ ఎవరిని లెక్క పెట్టడం లేదు. హమాస్ ను పూర్తిగా తుడిచి వేయటమే పనిగా పెట్టుకుంది. ఇజ్రాయెల్, హమాస్ ను తుదముట్టించే వరకు బాగానే ఉంది. అయితే పౌర జీవనం, శరణార్థులు, పసి పిల్లలు, వృద్ధులు, గర్భవతుల విషయంలో దాని పంథ వేరే విధంగా ఉంది. గాజ లో చాలా వరకు సామాన్య పౌరులే హతమైనారు. వారి తాలుకు మనుషుల రోదనలు ఇజ్రాయెల్ కళ్ళు తెరిపించలేకపోయాయి. అందరి కళ్ళు కాల్పుల విరమణ జరిగితే అదే మేలు అని చూస్తున్నాయి. కాల్పుల విరమణ జరగాలి అంటే, ఇజ్రాయెల్ దారికి రావాలి అంటే అమెరికానే చర్య తీసుకోవాలి. అమెరికా మాట ఇజ్రాయెల్ వింటుంది. అందుకే అగ్రరాజ్యం పౌరుల సంక్షేమం కోసం కృషి చేయాలి. ఇద్దరి మధ్య రాజీ చేయాలి. ఆ దిశలో అమెరికా చర్యలు తీసుకుంటే విశ్వమంతా హర్షిస్తుంది.

# రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సీజన్లో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని జూన్ లోపే రైతులకు పాత రుణాలు రద్దుచేసి కొత్త రుణాలను ఇవ్వాలని అన్ని రకాల ధాన్యానికి బోనస్ ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మధు పిలువునిచ్చారు.ములకలపల్లి మండలంలో సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కుంజ కృష్ణ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అవుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే పరిస్థితులు ఈ రాష్ట్ర ప్రభుత్వం లేదని వారన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు పథకాలతో పాటు రైతాంగ సమస్యలను రుణమాఫీలను ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ప్రగల్భాల్ పలికి ఈరోజు వరకు సమస్యలను పరిష్కరించలేదని పైగా రైతుల వ్యవసాయ సీజన్ మొదలైనప్పటికీ ఇప్పటివరకు రైతుల రుణాలను మాఫీ చేయలేదని అన్ని రకాల ధాన్యాలకు బోనసిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు దొడ్డు ధాన్యానికే ఇస్తామని చెప్పడంలో వీరి పరిపాలన విధానం అర్థమవుతుందని వారు అన్నారు. రైతులకు విత్తనాలను సబ్సిడీల ద్వారా ప్రభుత్వమే సరఫరా చేయాలని పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే విధిగా కొనుగోలు చేయాలని అర్హులైన రైతులందరికీ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని నకిలీ విత్తనాలు అమ్ముతున్న రైతు వ్యాపార వర్గాల పై చర్యలు తీసుకోవాలని నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని వారు కోరారు.రైతన్న సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు ధర్నాలు నిర్వహిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్కె ఉమర్,సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ,కొండపనేని కృష్ణయ్య,సవాళ్ల ఆదినారాయణ,వంకా సురేష్,దుబ్బా వెంకటేశ్,వల్లోజు రమేష్,వరకూటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి తీరు మార్చుకోకపోతే
# తెలంగాణ ఉత్సవాలను బహిష్కరిస్తాం



- సోనియాగాంధీ సరే రేవంత్ రెడ్డి సంగతి ఏమిటి?
- మారోజు వీరన్న, గద్దర్‌లను మరిచిపోయారు
- ఉద్యమకారులకు అన్యాయం చేసిన మహేందర్ రెడ్డిని అందలమెక్కిస్తారా
- ఉద్యమ ద్రోహులను అందలమెక్కిస్తున్నారు
- ఉద్యమకారులను అవమానపరుస్తున్నారు
- గత ప్రభుత్వంలో ఉద్యమ ద్రోహులే పెత్తనం చెలయించారు
- ఈ ప్రభుత్వంలో ఉద్యమ ద్రోహులకే పెద్దపీట వేస్తున్నారు
- సీఎం రేవంత్ రెడ్డికి ఉత్సవాలు జరిపే అర్హత లేదు
- దొంగలకు సద్దులు కట్టడం మానుకోవాలి
- రేవంత్ రెడ్డి చంద్రబాబు సహచరుడు
- తెలంగాణ రాష్ట్ర లోగో మారిస్తే సాకలి ఐలమ్మ ఫోటో పెట్టాలి
- 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి డిమాండ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన తీరు మార్చుకోకపోతే తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల పక్షాన మరో పోరాటం తప్పదని సీనియర్ జర్నలిస్టు ఆశయం యాదగిరి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ రెండవ తేదీన నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి అర్హత ఉందని, అయితే రాష్ట్రంలో ఉద్యమ ద్రోహులకు సీఎం రేవంత్ రెడ్డి అందలమెక్కిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ బిల్లు ఆమోదం సందర్భంగా పెప్పర్ స్ప్రేకు గురైన ఎంపీలకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ బిల్లు సందర్భంగా తెలంగాణ ఎంపీలు ఎంతో త్యాగం చేశారన్నారు. 41 మంది ఎమ్మెల్యేలతో తెలంగాణ కోసం సంతకాలు పెట్టించిన చిన్నారెడ్డికి ఎందుకు టికెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను అణిచివేసిన, అవమానపరిచిన వారికి అందలమెక్కిస్తున్నారని విమర్శించారు. డిజిపిగా పనిచేసిన మహేందర్ రెడ్డి కెసిఆర్ ప్రభుత్వంలో ఉద్యమకారులను ఇబ్బందులు పెట్టారని అలాంటి వ్యక్తికి టీఎస్పీఎస్సీ చైర్మన్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి వచ్చి పదేళ్లైనప్పటికీ అమరులైన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఉద్యమకారులకు సైతం న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది అమరవీరుడు బలిదానం చేసుకుంటే కేవలం 500 మందిని గత ప్రభుత్వం గుర్తించిందని మిగిలిన వారిని వెంటనే గుర్తించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పృథ్వీరాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు అవమానాలు, ఉద్యమ ద్రోహులకు సన్మానాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1969 లో 369 పైగా ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ కాల్చి చంపలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో బలిదానం చేసుకున్న వారి కుటుంబాలకు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ఉద్యమంలో బలి దానం చేసుకున్న 188 కుటుంబాలను తీసుకువచ్చి జయరాం రమేష్ సమక్షంలో సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కుటుంబాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ ఇచ్చింది మేమే తెచ్చింది మేమే అంటూ రాజకీయ పార్టీలు ప్రచారం చేసుకుంటున్నాయని మరి ఉద్యమకారులు అంతకుమించి బలిదానం చేసుకున్న అమరుల కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసిన దానం నాగేందర్, మైనంపల్లి హనుమంతరావు, భూములు కబ్జా చేసిన రంజిత్ రెడ్డి లకు పెద్దపీట వేస్తూ ఉద్యమకారులను అవమానిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి వేదికగా డిక్లరేషన్ 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ చిహ్నం మార్పు పై ఉన్న దృష్టి అమరుల కుటుంబాలను ఆదుకోవడంలో లేదని అన్నారు.

ఉద్యమకారులకు న్యాయం చేయకపోతే మరో ఉద్యమానికి తెరలేద్దామని హెచ్చరించారు. అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పటికీ హైకోర్టు సరిపోవలసి ఉండగా యూనివర్సిటీల స్థలాన్ని తీసుకొని హైకోర్టు కొత్తగా నిర్మించడమేమిటంటే ప్రశ్నించారు. ఈ నిర్ణయం పై యూనివర్సిటీ భూములు యూనివర్సిటీకే దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోచం, అంబు రాథోడ్ కోరే సాయిరాం, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా ట్యాంక్ బండ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అవతరణ వేడుకలకు ట్యాంక్ బండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలువ నుంది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలతో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు.

జూన్ 2 వ తేదీన సాయంత్రం ట్యాంక్ బండ్ పై పండుగ వాతవరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్యాంక్ బండ్ పరిసరాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎం ఎల్ సి లు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్న నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అవతరణ వేడుకలలో సామాన్య ప్రజలు కూడా ఉత్సాహంగా తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ఆనందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్శకులను ఆకట్టుకునే ప్రదర్శనలు, ఆట వస్తువులు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు జరిపేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన వేదిక పై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు



నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ' పై పోలీసు సిబ్బంది తో ప్రదర్శన నిర్వహించనున్నారు. బాణాసంచాలు పేలుస్తూ ఉత్సవ వాతవరణాన్ని అణుభూతి పొందేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్యాంక్ బండ్ పై దాదావు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో రాష్ట్రంలోని హస్త కళలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులు, చేనేత ఉత్పత్తులు, నగరం లోని పలు ప్రముఖ హోటళ్ళచే ఫుడ్ కోర్టులు ఉండనున్నాయి.

**ట్యాంక్ బండ్ ఏర్పాట్లు సమీక్షించిన ఉన్నతాధికారులు**

ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను బుధవారం సాయంత్రం పలు విభాగాల ఉన్నతాధికారులు ట్యాంక్ బండ్ వేదిక వద్ద పరిశీలించారు. వేదిక అలంకరణ, వేడుకలకు హాజరయ్యే అతిథిలకు, పాల్గొనే ప్రజలకు సీటింగ్ , బ్యారికేడింగ్, పార్కింగ్ , త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, పోలీస్ బందోబస్తు తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు, మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్.ఈ.డీ స్క్రీన్ ల తో, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ , హైదరాబాద్ వాటర్ వర్క్స్ యం.డి. సుదర్శన్ రెడ్డి, జి.హెచ్.యం.సి కమీషనర్ రోనాల్డ్ రాస్, పంచాయత్ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హెచ్.యం.డి.ఎ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ ఆమ్రపాలి, సిటీ పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డి.జి. శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, వివిధ శాఖల అధికారులు ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లను సమీక్షించారు.

# బాంబ్ బెదిరింపు కేసులో హైదరాబాద్ పోలీసులు పురోగతి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:. బాంబ్ బెదిరింపు కేసులో హైదరాబాద్ పోలీసులు పురోగతి సాధించారు. 24 గంటల్లోనే నిందితుడిని అరెస్ట్ చేసి హైదరాబాద్ తీసుకొచ్చారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. నిందితుడు గుంటూరుకు చెందిన రామకృష్ణగా గుర్తించి.. అతన్ని అరెస్ట్ చేశారు. నిన్న ఉదయం పంజాగుట్ట ప్రజా భవన్ లో, నాంపల్లి కోర్టులో బాంబ్ పెట్టాము అంటూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి టెన్షన్ క్రియేట్ చేశాడు రామకృష్ణ. అయితే.. నిందితుడు భార్యతో గొడవ పడి మద్యనికి బానిసగా మారి, భార్య లేదన్న బాధలో ఫోన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. కాగా మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కుటుంబం నివాసం ఉంటున్న ప్రజా భవన్‌లో బాంబు ఉన్నట్లు నిందితుడు 100కు డయల్ చేసి చెప్పాడు. దీంతో రాష్ట్ర పోలీస్ శాఖ వెంటనే అప్రమత్తమయింది. ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ పోలీస్ అధికారులను రంగంలోకి దింపింది. హుటాహుటిన బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ప్రజాభవన్‌కు చేరుకొని అడుగడుగున తనిఖీలు చేపట్టారు. ప్రజాభవన్ ఎంట్రన్స్ నుంచి నివాసం లోపల ఉన్న అన్ని గదులను, బెడ్రూమ్స్, కిచెన్, డైనింగ్ హాల్, విజిటర్ హాల్స్, ఉప ముఖ్యమంత్రి ఛాంబర్, జిమ్, గార్డెన్, పరిసర ప్రాంతాలను అణువణువునా డాగ్ స్క్వాడ్ బృందం పోలీసులు తనిఖీలు చేశారు.

# 1200 మంది ఫోన్లు ట్యాప్ చేశాం

- అందులో ఎవరెవరున్నారంటే ?
- మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు వాంగ్మూలం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడైన మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు వాంగ్మూలం ఇచ్చారు. ఇందులో అనేక సంచలన విషయాలను ఆయన వెల్లడించారు. 56 మంది ఎస్వోటీ సిబ్బందితో కలిసి 1200 మంది ఫోన్లు ట్యాప్ చేశామని ప్రణీత్ రావు వాంగ్మూలంలో తెలిపారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై దృష్టి పెట్టినట్లు ఒప్పుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం 17 కంప్యూటర్లు వినియోగించినట్లు వెల్లడించారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలపై నిఘా ఉంచినట్లు వాంగ్మూలంలో ప్రణీత్ రావు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు వెళ్లే డబ్బును అడ్డుకున్నామని చెప్పారు.

జడ్జిలు, నేతలు, స్థిరాస్తి వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేశామన్నారు. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాయంతో ట్యాపింగ్ చేసినట్లు స్పష్టం చేశారు. 17 కంప్యూటర్లను ఫోన్ ట్యాపింగ్ కోసం వినియోగించినట్లు తెలిపారు. అంతే కాకుండా ట్యాపింగ్ కోసం 56 మంది ఎస్వోటీ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ప్రభాకర్ రావు చెప్పారని ప్రణీత్ రావు అన్నారు.ఫోన్లు,పెన్డ్రైవ్ లు బేగంపేట్ నాలాలో పడేశామని.. అందుకే పాత వాటిని ధ్వంసం చేసి వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చినట్లు వెల్లడించారు. ధ్వంసం చేసిన ఆధారాలను నాగోల్,




మూసారాంబాగ్ వద్ద ఉన్న మూసీ నదిలో పడేసినట్లు తెలిపారు. ఫార్మెట్ చేసిన ఫోన్లు, పెన్డ్రైవ్ లు బేగంపేట్ నాలాలో పడేసినట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడైన అదనపు ఎస్పీ నాయని భుజంగరావు రాజకీయ నాయకుల ఫోన్లనే కాకుండా జడ్జీలు, జర్నలిస్టుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు తెలిపారు. 2018 శాసన సభ ఎన్నికల ముందు ట్యాపింగ్ చేయడం ప్రారంభించామన్నారు.

# ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ మార్గం

- ఎంచుకున్న రేవంత్ ప్రభుత్వం
- బీర్ల కొరత సృష్టించింది రాష్ట్ర ప్రభుత్వమే
- బ్రాండ్ల పేరుతో ఆదాయానికి ఎదురుచూస్తోంది
- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్. వి. సుభాష్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ మార్గం ఎంచుకుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఎన్ వి సుభాష్ అన్నారు.

బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర మీడియా ఇంచార్జ్ ఎన్ వి సుభాష్ మాట్లాడారు.రాష్ట్రంలో బీర్ల కొరత సృష్టించి, 5 కొత్త బ్రాండ్లను తీసుకొచ్చింది.కొత్త బ్రాండ్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేస్తోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ద్వారా రూ. 42 వేల కోట్ల ఆదాయం గడించింది. దాంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త ఆశ పుట్టుకొచ్చింది.సోం డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్ లిమిటెడ్ అనే కంపెనీ తన బ్రాండ్ బీర్లను అమ్ముకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇది కాంగ్రెస్ మధ్యప్రదేశ్ కు చెందిన పెద్ద నాయకుడు తెలుస్తోంది. ఈ కొత్త బ్రాండ్ల ఎంట్రీ వ్యవహారంలో ఇంకెవరెవరు ఉన్నారో అనే విషయంపై అనేక అనుమానాలు ఉన్నాయి.మధ్యప్రదేశ్కు చెందిన సోం డిస్టిలరీస్ ను బ్యాక్ డోర్ ఎంట్రీగా తీసుకొచ్చింది.కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల ఫండింగ్లో ఈ సంస్థ గురుదక్షణ కింద కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. పాఠశాలలు మొదలయ్యే సీజన్ ఇది. కొత్త బట్టలు తీసుకురావడం ఒక ఆనవాయితీ. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఢిల్లీ పెద్దల సూచనల మేరకు కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి, లిక్కర్ మీద ఆదాయం సమకూర్చుకోవడానికి ప్రయత్నిస్తోంది.కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొస్తున్నారనే వార్త అబద్ధం. ప్రభుత్వానికి లేని ఆలోచనను పుట్టిస్తున్నారు. ఇప్పటివరకు కొత్త మద్యం బ్రాండ్ కోసం మాకెవరూ దరఖాస్తు చేసుకోలేదంటూ మే 21న మంత్రి జూపల్లి ప్రకటించారు. కాని, 5 కొత్త బ్రాండ్లకు ప్రభుత్వం అనుమతులు ఎలా మంజూరు చేసింది..?దక్షిణాదిలోనే తెలంగాణ అగ్రగామిగా నిలవడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మద్యాన్ని ఎలా ప్రవహింపజేస్తోందో అర్థమవుతోంది.



బెల్ట్ షావులను రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక లిక్కర్ ను పెంచి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడటమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..?స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రైతాంగాన్ని పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ.. రైతులు బాగుపడుతుంటే చూడలేక కండ్లల్లో నిప్పులు పోసుకుంటున్నది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా అవమానించి, వేలాదిమంది ప్రాణాలను బలిగొంది. ఆత్మహత్యల వైపు తీసుకెళ్లింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తామేం తక్కువా అన్నట్లు రైతులను చిత్రహింసలు పెడుతోంది. రైతులు నాణ్యమైన విత్తనాలు దొరకక రైతుల ఇబ్బందులు పడుతున్నారు.

# తెలంగాణ కొత్త అధికారిక చిహ్నంపై కసరత్తు

- డిజైన్లను ఫైనల్ చేసే పనిలో రేవంత్ రెడ్డి
- రాచరికపు పోకడలు లేకుండా కొత్త చిహ్నం
- ప్రజలతో కలిసి ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించిన కేటీఆర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త అధికారిక చిహ్నాన్ని ఖరారు చేయనుంది. కొత్త చిహ్నం రూపొందించడంలో రూపకర్త రుద్ర రాజేశం అండ్ కో బిజీగా ఉంది. వారు సిద్ధం చేసిన కొన్ని లోగోలను సీఎం రేవంత్ రెడ్డి పరిశిలించారు. అందులో ఒకదానిని సెలక్ట్ చేసి కొన్ని మార్పు చేర్పులు సూచించినట్లుగా తెలుస్తోంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం వెల్లివిరిసేలా 40కి డిజైన్లు రూపొందించారు.

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖరారు చేసిన లోగో రాచరిక పోకడలతో ఉందని.. అమరుల త్యాగాలు ఎత్తిపట్టేలా తెలంగాణ చిహ్నం ఉండాలని రేవంత్ నిర్ణయించారు. తెలంగాణ కోసం బిడ్డలు ప్రాణ త్యాగం చేశారని. వారి త్యాగాలు ఉట్టిపడేలా చిహ్నం ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి రుద్ర రాజేశంకు సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా లోగోను ఖరారు చేయనున్నారు. తెలంగాణ చిహ్నం చూశాక ప్రజలు తప్పకుండా సంతోషిస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రేవంత్ రెడ్డి మొదటి నుంచి తెలంగాణ చిహ్నం మారుస్తామని చెబుతున్నారు. తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలని.. ఇక్కడ రాచరిక ఆనవాళ్లకు చోటు లేదని చెప్పారు. అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణం కూడా ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్కు చెందిన ఫైన్ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్కు రాజముద్ర రూపకల్పన బాధ్యతల్ని అప్పగించామని రేవంత్ పేర్కొన్నారు. సమ్మక్క-సారక్క, నాగోబా జాతర స్ఫూర్తి ప్రతిబింబించేలా తెలంగాణ చిహ్నాన్ని తయారు చేస్తున్నామని రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. తెలంగాణ ఖ్యాతికి నిదర్శనమైన చార్మినార్, రామప్ప దేవాలయం, కాకతీయ తోరణంను రాష్ట్ర చిహ్నం నుంచి తొలగించడంపై కేటీఆర్ విరుచుకుపడుతున్నారు. రాచరికపు గుర్తులు ఉన్నాయంటూ తొలగించారని, కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ఇలాంటి చిహ్నాలు ఉన్నాయన్నారు. వాటినీ తొలగిస్తారా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి వీటిని తొలగించడం అంటే రాష్ట్ర చరిత్రను చెరిపేయడం, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమే అంటున్నారు. తెలంగాణ సమాజాన్ని ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

# సీఎం రేవంత్ దృష్టికి పేట్ బషీరాబాద్ కబ్జా భాగోతం

- అన్ని అంశాలు పరిశీలిస్తానని సీఎం రేవంత్ హామీ
- జేఎన్‌జే సొసైటీకి భూమి అప్పగింతపై మీడియా అకాడమీ చైర్మన్‌తో రిపోర్టు
- ఢిల్లీలో మీడియా చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కి కేటాయించిన భూములలో కబ్జా అంశంపై పూర్తి స్థాయిలో పరిశీలన చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. జేఎన్జే సొసైటీకి భూమి అప్పగింతపై మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి తో రిపోర్టు తెప్పించుకుంటానని అన్నారు ..మంగళవారం ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ చేసిన సందర్భంగా కొందరు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.. తాజాగా హైదరాబాదులోని పెట్ బషీరాబాద్ లో జర్నలిస్టుల స్థలాలపై పెట్టిన సైన్ బోర్డులను కొందరు భూకబ్జాదారులు అక్రమంగా తీసేసారని విలేకరులు అడగడంతో దీనిపైన పరిశీలన చేస్తానని, రిపోర్ట్ కూడా తెప్పించుకొని తగు చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు . కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు.. గతంలో ఇచ్చిన మాట ప్రకారం నడుచుకుంటామని అన్నారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు ఇచ్చిన హామీ ప్రకారంగా స్థలాలను ఇవ్వాలని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సానుకూలంగా స్పందించడంతో సొసైటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# రాజా సింగ్‌కు బెదిరింపు కాల్స్

- టెర్రరిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి నెంబర్
- కాల్స్‌పై అమిత్ షాకు, తెలంగాణ డిజీపీకి లేఖలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరోసారి బెదిరింపు కాల్స్ వచ్చాయి. బుధవారం ఉదయం 9.19 నుంచి పలుమార్లు, చాలా నెంబర్ల నుంచి తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని రాజా సింగ్ తెలిపారు. టెర్రరిస్టుల నుంచి బెదిరింపు కాల్స్ రాగా, అందులో ప్రైవేట్ నెంబర్ కూడా ఉందని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు.తనకు బెదిరింపు కాల్స్ చేస్తున్న నిందితులకు తాను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నెంబర్ ఇచ్చానన్నారు రాజా సింగ్. అందుకు కారణం చెప్పారు. ధర్మం కోసం పనిచేయకూడదని, మతం మారాలని లేకపోతే తన కుటుంబాన్ని హత్య చేస్తామని బెదిరించినట్లు తెలిపారు. గతంలో సీఎం కేసీఆర్ హయాంలో పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని ఆరోపించారు. కొత్త ప్రభుత్వంలోనూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు ప్రాణహాని ఉందని అరెస్ట్ చేస్తే గతంలో ఎలాంటి అరెస్టులు జరగలేదని, ఒకవేళ ఆ నిందితులు తాను ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నెంబర్ కు ఫోన్ చేసి బెదిరిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూద్దామన్నారు. ఎమ్మెల్యేకు బెదిరింపు కాల్స్ వస్తే పోలీసులు పట్టించుకోలేదని, మరి సీఎంకు ఫోన్ కాల్స్ వస్తే అయినా విచారణలో భాగంగా తన విషయం పరిశీలించి చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉగ్రవాదుల నుంచి తనకు బెదిరింపులు రావడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు రాజా సింగ్ లేఖ రాశారు. తనకు రక్షణ కల్పించాలని, విచారణ చేపట్టాలని తెలంగాణ డీజీపీ రవి గుప్తాకి సైతం రాజాసింగ్ మరో లేఖ రాశారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
31 మే 2024






# ఘనంగా నేరడ్కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ వార్షికోత్సవం

**హాజరైన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ క ఎలాంటి ఇబ్బందులు లేవని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. నేరెడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ 8వ వార్షికోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ కో ఆపరేటివ్ సొసైటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే అతివేగంగా అభివృద్ధిలో దూసుకెళ్తుంది తెలంగాణ రాష్ట్రం అన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. బహుళ జాతి సంస్థలు రాష్ట్ర రాజధానికి రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. హైదరాబాద్ అభివృద్ధిని ఎవరు ఆపలేరని, అయితే రియల్ ఎస్టేట్ పడిపోతుందని గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన కేసీఆర్ కుటుంబం రాష్ట్ర ప్రభుత్వం పై దృష్టి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ముందుకు వెళ్తున్న ఆ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహా దారులు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలను ప్రోత్సహిస్తూ రియల్ ఎస్టేట్ పై ప్రత్యేక దృష్టి సారించి సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలు నిర్మించి వారికి సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, చైర్మన్ జయభేరి గ్రూప్ మురళి మోహన్ మాగంటి, నేషనల్ నేరెడ్కో ప్రెసిడెంట్ లహరి హరిబాబూ, రాష్ట ప్రతినిధులు, నేరెడ్కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ హాజరయ్యారు.నేరెడ్కో వెజ్జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, సలహాదారులు డాక్టర్ సత్యం శ్రీరంగం, అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కె వి ప్రసాద్ రావు, కోశాధికారి సుభాష్, నారా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులు కట్టడానికి విద్యార్థులు రక్తాన్ని అమ్ముకుంటున్నారు

- 7 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలి
- కొందరు నాయకుల ఉన్నతాధికారులు
- అక్రమాస్తులను స్వాధీనం చేసుకోని బకాయిలు చెల్లించాలి
- 13 బి.సి సంఘాలు సమావేశం డిమాండ్
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఫీజులు చెల్లించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు రక్తం అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని బీసీ సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్/మెడిసిన్/పీజీ/డిగ్రీ విద్యార్థుల మొత్తం ఫీజుల బకాయిలు 7వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ముఖ్యమంత్రికి బి.సి భవన్ లో జరిగిన సమావేశానికి బి.సి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, బి.సి సంఘం అధ్యక్షులు సి. రాజేందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర కాలేజీ కోర్సులు చదివే బిసి/ఈబి సి/ఎస్సి/ఎస్టి విద్యార్థుల 7వేల కోట్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోని వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని కోరారు. ఫీజులు బడ్జెటు ప్రభుత్వం సకాలంలో విడుదల చేయక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్నారని అన్నారు. వత్తిడి భరించలేక అప్పులు చేసి ఆస్తులు అమ్మి కడుతున్నారు. కొందరు రక్తాన్ని అమ్ముకొని ఫీజులు కడుతున్నారు. గత మూడు సంవత్సరాల ఫీజుల బకాయిలను చెల్లించక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారు. క్లాసుల నుంచి బయటకు పంపి ఎండలో నిలబెట్టి అవమాన పరుస్తున్నారు. 3కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీని మూలంగా బిఈ, బిటెక్, ఫార్మసీ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ,డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. మొత్తం ఫీజులు విద్యార్థులు కట్టిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తామంటున్నారని అన్నారు. రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం విద్యార్థులకు కూడా ఫీజులు కట్టాలని వత్తిడి తెస్తున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన తర్వా త విద్యార్థులకు వాపస్ ఇస్తామని అంటున్నారు. ఫీజులు కట్టలేక పోతే క్లాసులకు రానివ్వటం లేదు. దీని మూలంగా విద్యార్థుల చదువు దెబ్బతింటుంది. పి.జి కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందినవారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. దీనితో ఉద్యోగా వకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువు కోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడ సర్టిఫికేట్లు వెళ్ళ లేకపోతున్నారని అన్నారు. హాల్ టికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థులను క్లాసులకు రానివ్వడం లేదు. ఫీజులు రాకపోవడంతో చదువు కోవడం ఇబ్బందిగా తయారైందన్నారు. దీనితో విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలు చెల్లించపోతే కాలేజీలలో లెక్చరర్స్ జీతాలు ఎలా చెల్లించాలి. కాలేజీలు ఏలా నడుపాలని కాలేజీ యాజమాన్యాలు భాద పడుతున్నారని తెలియచేసారు. రాజకీయ నాయకులు కొందరు అధికారులు అక్రమంగా సంపాదించిన అక్రమాస్తులను జప్తు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం దగ్గర బడ్జెట్ లేకపోతే గత 12 సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రభుత్వ భూములను ప్రభుత్వ ధనాన్ని దోచుకొని కొందరు నాయకులు వేలకోట్ల సంపాదించారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి అక్రమ ఆస్తులన స్వాధీనం చేసుకోవాలని, జప్తు చేయాలని కోరారు. కొందరు ఐఎఎస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా రెవిన్యూ మున్సిపల్ మరియు కలెక్టర్లు 12 మంది వేల కోట్ల సంపాదించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి వారి అక్రమాస్తులను జప్తు చేయాలని కోరారు. ఈ అక్రమ ఆస్తులను వేలం వేసి ప్రభుత్వ ట్రెజరీలో జమ చేయాలి. విద్యార్థుల బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశానికి బి.సి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, బి.సి సంఘం అధ్యక్షులు సి. రాజేందర్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లాపల్లి అంజి, బి.సి ఐక్య వేదిక అల్లంపల్లి రామకోటి, రాష్ట్ర కార్యదర్శి మూసిపట్ల లక్ష్మి నారాయణ, గ్రేటర్ హైదరాబాద్ విద్యార్థి సంఘం అధ్యక్షులు నిఖిల్, బి.సి ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కోలా శివ కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిలు యాదవ్, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాంపింగ్ విచారణ నీరుగార్చే ప్రయత్నం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఫోన్ టాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు ఆరోపించారు. హైదరాబాదులో విడుదల చేసిన ప్రకటన విడుదల చేశారు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో విచారణ తీరు నీరు కార్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఇందులో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి తప్పుదోవ పట్టించే విధంగా చూస్తున్నది. ఫోన్ టాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ శుక్రవారం, తేదీ 31 మే 2024న హైదరాబాదులో ఇందిరా పార్కు, ధర్నా చౌక్ వద్ద ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డ్ సభ్యులు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, బిజెపి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ లోగోలో కాకతీయ తోరణం

# తొలగించడం అన్యాయం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రపైన ఉన్నటువంటి వరంగల్ కాకతీయ తోరణాలను తొలగించాలనే ప్రయత్నం చేసే విధానం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రాంతం ప్రజలు కాకతీయ సామ్రాజ్యాన్ని ఒక సుపరిపాలనకు గుర్తుగా భావిస్తారు. తెలంగాణ అంటే కాకతీయ సామ్రాజ్యం, పరిపాలన తెలంగాణ ప్రజలందరిలో ఒక తీపి గుర్తుగా నేటికీ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు వరంగల్ పట్టణానికి స్మార్ట్ సిటీ తో పాటు హెరిటేజ్ సిటీగా గుర్తింపుని ఇచ్చారు. కాకతీయ కళాతోరణం తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం సాంస్కృతిక సాంప్రదాయాలకు గుర్తింపు ఇస్తుందన్నారు. కాకతీయ కళాతోరణం తెలంగాణ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. వీటిని తొలగించాలనే రాష్ట్రప్రభుత్వ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# కోర్టు కేసులో ఉన్న భూమిలో అక్రమంగా బోర్లు

- నిబంధనలకు నీళ్లు, వాల్టా చట్టానికి తూట్లు
- రౌడీలను కాపలా పెట్టి ఆరు బోర్లు వేసిన వైనం
- పట్టించుకోని రెవెన్యూ సిబ్బంది
- సివిల్ కేస్ అంటూ కేసు మూసేసిన పోలీసులు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కోర్టు వివాదంలో ఉన్న భూమిలో అక్రమంగా బోర్లు వేసిన పట్టించుకునే నాథుడు కరువయ్యారు. వాల్టా చట్టానికి నిబంధనలకు తూట్లు పడుతూ అక్రమంగా బోర్లు వేసినా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. చట్టాన్ని చేతిలోకి తీసుకుని రౌడీ మూకల కనుసైగల్లో అక్రమంగా ఒకే చోట ఆరు బోర్లు వేసిన సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వారి అవినీతికి నిదర్శనం. నిబంధనల ప్రకారం బోర్లు వేయాలంటే రెవెన్యూ అధికారులచే వాల్టా చట్టం కింద అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే రెవెన్యూ అధికారుల నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా అక్రమంగా బోర్లు వేయడం చట్ట విరుద్ధం.కూకట్ పల్లి మండలంలోని ఖైతలా పూర్ సమీపంలో గల 1007 సర్వేనెంబర్‌లో డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తోపాటు మరికొందరికి 36 ఎకరాల భూమి ఉంది. అయితే ఆ భూమి గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు కేసులో ఉంది. అయితే ఎన్నికల కోడ్ లో ఉద్యోగులు బిజీబిజీగా ఉండగా అక్రమ దారు లు రౌడీల సహకారంతో ఒకే చోట ఆరు బోర్లు వేయడం విశేషం. ఈ విష యమై ఓ వర్గం వారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ పోలీసు అధి కారులు ఏం మాత్రం సహకరించడం లేదని తెలుస్తోంది. గత ప్రభుత్వ హాయంలో అవినీతికి మరిగిన అధికారులు ప్రస్తుత ప్రభుత్వంలో సైతం అక్రమాలు జరిగినప్పటికీ పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. తమ భూమిలో అక్రమంగా ఆరు బోర్లు వేసారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా వాటిని సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధమయ్యారు. అయితే పోలీస్ ప్రొటెక్షన్ కోసం రెవెన్యూ అధికారులు ఫిర్యాదుదారున్ని అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసి ప్రొటెక్షన్ కోరాల్సిందిగా సూచించారు. అక్రమంగా వేసినారు బోర్లను సీజ్ చేసేందుకు రెవెన్యూ అధికారులు సుముఖంగా ఉన్నప్పటికీ పోలీసులు మాత్రం రెవెన్యూ అధికారులకు సహకరించకపోవడం పోలీ సు అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. అంతేగాక ఇది సివిల్ కేసు అంటూ ఫిర్యాదు తీసుకొని కేసు క్లోజ్ చేశారు. గత ప్రభుత్వంలో అధికా రపక్షం వారికి పూర్తి మద్దతు తెలిపిన పోలీసు అధికారులు ప్రస్తుతం ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోవడం బట్టి చూస్తే ఇంకా ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉన్నారన్న సందేహం వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా సంబంధిత పోలీసు ఉన్నతా ధికారులు ఆదేశాలు జారీ చసి అక్రమంగా బోర్లు వేసిన వారిపై చర్యలు తీసుకున్నందుకు ఆదేశాలు జారీ చేయాలని బాధితులు కోరుతున్నారు.

# బిజెపిలో చేరిన ఓరుగంటి వెంకటేశ్వర్లు

**అభినందించిన ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధానమంత్రి మోడీ నేతృత్వంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన గత పదేళ్లలో బీసీలకు అత్యంత ప్రాధాన్యత లభించిందని జాతీయ ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ అన్నారు. మోడీ ప్రధాని అయిన తర్వాత బీసీల సంక్షేమం కోసం పలు పథకాలు ప్రవేశపెట్టిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భారత దేశ చరిత్రలోనే 28 మంది బీసీలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత మోడీకే దక్కింది ఆనంద్ గౌడ్ అన్నారు.ప్రముఖ బిసి బీసీ నేత, బిజెపి రాష్ట్ర నాయకులు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ మర్యాదపూర్వకంగా బిజెపి ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ను కలిసిన సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆనంద్ గౌడ్ ఇష్ట గోష్టిగా మాట్లాడారు.దేశంలోని పలు రాష్ట్రాలలో బిసి వర్గాల మద్దతుతోనే బిజెపి అధికారంలోకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ కె.లక్ష్మణ్ నేతృత్వంలో జాతీయస్థాయిలో విస్తృతంగా ఓబీసీ సదస్సులు నిర్వహించి, పటిష్ట పరచడం జరిగిందన్నారు. బిజెపి అధికారంలో రాకముందు పనిచేసిన గత ప్రభుత్వాలు బీసీలకు ప్రాధాన్యత ఇవ్వలేదని దుయ్యబట్టారు.యావత్ తెలంగాణ రాష్ట్రంలో 395 సామాజిక సమ్మేళన సదస్సులు నిర్వహించామని గంధమల్ల ఆనంద్ గౌడ్ వివరించారు. గత సాధారణ ఎన్నికలలో అన్ని లోక్సభ నియోజకవర్గాలలో రెండు చొప్పున ఓబీసీ సదస్సులు నిర్వహించామని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష మంది ఓబీసీలను ప్రత్యక్షంగా కలవడమే తమ ఏకైక లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోడీ మార్గదర్శకత్వంలో కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, జాతీయ ఓబిసి మోర్చా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ నేతృత్వంలో రాష్ట్రంలో పార్టీని గ్రామ గ్రామాన తీసుకెళ్లడమే ఓబీసీ సెల్ ముఖ్య ఉద్దేశం అన్నారు. అతి త్వరలో రాష్ట్రంలో మారుమూల గ్రామాలలో వారానికి మూడు రోజుల చొప్పున ఓబీసీ సెల్ మోర్చా ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించనున్నట్లు గంధ మల్ల ఆనంద్ గౌడ్ వెల్లడించారు. తద్వారా ఓబీసీ లలో రాజకీయ చైతన్యం తెచ్చి స్థానిక సంస్థలలో అధిక సంఖ్యలో బిసి ప్రతినిధులు ఎంపిక అయ్యేలా చూస్తామని వివరించారు. ఈ యాత్రలో అన్ని కుల సంఘాల సమావేశాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, గత ప్రభుత్వ ఓటమి తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు నెలల్లోనే ప్రజాదరణను కోల్పోయిందని గంధ మల్ల ఆనంద్ గౌడ్ స్పష్టం చేశారు. అంతకుముందు ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ ను మర్యాదపూర్వక కలిసి ఘనంగా సత్కరించారు.

# సగరులను బీసీఏలోకి మార్చాలి

- జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి
- సగరుల కోసం ఆలోచించే పార్టీలని ఆదరిస్తాం: శేఖర్ సగర



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిర్మాణ రంగంపై ఆధారపడి ఆర్థికంగా చతికిలబడ్డ జీవనం కొనసాగిస్తూ సామాజికంగా రాజకీయంగా వెనుకబాటుకు లోనైనా సగరులు బిసి డి లో ఉండటంతో విద్యా, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని బీసీ ఏ లోకి వెంటనే మార్చాలని జాతీయ ఓబీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణ సగర సంఘం ఆధ్వర్యంలో 128 మంది దంపతుల చేత మహ రుద్ర యాగం గురువారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించారు. సగరకుల గురువైన శ్రీ భగీరథ ధ్యాన మందిరాన్ని ప్రారంభించిన అనంతరం జరిగిన సభకు ఆచారి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కులవృత్తి నిర్మాణ రంగాన్ని నమ్ముకొని సగరులు సంచార జీవనం కొనసాగిస్తున్నారని ఇలాంటి ఆర్థిక వెనకబాటుకు లోనైన సగరులను బీసీ డీ నుంచి ఏలోకి మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా సగరుల జీవితాలు అగమ్య గోచరంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ చైతన్యంతోనే బీసీలు తమ బ్రతుకులను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో సగరుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కావాల్సిన డిమాండ్ల సాధన కోసం తన వంతు పూర్తి సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ 1984 లోనే తమను బీసీ ఏలోకి మార్చినప్పటికీ కొందరు స్వార్థపరుల కారణంగా తిరిగి బీసీ డీలోనే ప్రభుత్వాలు పాలకులు కొనసాగించడం దురదృష్టకరమని అన్నారు.

ఆర్థికంగా వెనుకబాటుకు లోనైన సగరులు బిసి డి లో ఉండటంతో విద్య, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలకు ఇరువైపుల ఉన్న కర్ణాటకలో బీసీ ఏ లో ఉండటం మహారాష్ట్రలో ఒరిస్సాలో ఎస్టీల్లో ఉండటం తమ దురదృష్టమని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం పక్కనే ఉన్న రాష్ట్రాలను పరిగణలోకి తీసుకొని 1984 లో ఇచ్చిన 166 జీవోను పరిగణలోకి తీసుకొని వెంటనే సగరులను బిసి ఏలోకి మార్చాలని ఆయన డిమాండ్ చేశారు.

తమ జాతి ప్రయోజనాల కోసం ఆలోచించే నాయకులను, రాజకీయ పార్టీలను మాత్రమే ఆదరించడానికి సిద్ధమవుతామని, తమ గురించి పట్టించుకోని రాజకీయ పార్టీలకు భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వివేకానంద సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఆర్.బి ఆంజనేయులు సగర, నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్, నాయకులు సదానందం, రాష్ట్ర సగర మహిళ సంఘం అధ్యక్షురాలు స్రవంతి సగర, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుద్దన్న సగర, పెద్ద బుద్దుల సతీష్ సగర, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేందర్ సగర రాష్ట్ర సంఘం సోషల్ మీడియా ఇంచార్జ్ నార్ల కంటి నరేంద్ర సగర, స్థానిక నాయకులు భీమయ్య సగర, దుర్గయ్య సగర తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లు

**వేడుకలకు సిద్ధం అవుతున్న పరేడ్ గ్రౌండ్, ట్యాంక్ బండ్**



తెలంగాణ బ్యూరో , ప్రతినిధి: తెలంగాణా ఆవిర్భావ వేడుకల నిర్వహణకు అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నది. జూన్ 2వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ అవతరణ వేడుకలు జరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలతో సంబంధిత అధికారులు పరేడ్ గ్రౌండ్ లో ప్రధాన వేదిక తో పాటు, ముఖ్య అతిథులకు, ఆహ్వానితులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా ప్రత్యేక లాంజ్ లు ఏర్పాటు చేస్తున్నారు. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో కార్యక్రమానికి విచ్చేసే వారందరికి అసౌకర్యం కలగకుండా భారీ టెంట్ లను ఏర్పాటు చేస్తున్నారు.సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు, త్రాగునీటి సౌకర్యములు, తగు మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్.ఈ.డీ స్క్రీన్ లు, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ పై కనులపండగగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ . జూన్ 2 వ తేదీన సాయంత్రం ట్యాంక్ బండ్ పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కార్నివాల్, బాణ సంచా లేజర్ షో, ఫుడ్, గేమింగ్ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరవుతారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు ఉండనున్నాయి. ప్రధాన స్టేజీ పై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ' పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ నిర్వహించనున్నారు.ట్యాంక్ బండ్ పై దాదావు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్టాళ్లలో రాష్ట్రంలోని హస్త కళలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, నగరం లోని పలు ప్రముఖ హోటళ్ళచే స్టాళ్ళ ఏర్పాటు, చిన్న పిల్లలకు గేమింగ్ షో ల ఏర్పాటు చేయనున్నారు.జూన్ 1 వ తేదీ నుండే ట్యాంక్ బండ్ పై అందుబాటులోకి స్టాల్స్ :-

అవతరణ వేడుకలో భాగంగా సందర్శకుల వినోదం కోసం ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయనున్న 80 స్టాల్స్ జూన్ 1వ తేదీ నుండే అందుబాటులోకి రానున్నాయి. సందర్శకుల సౌకర్యార్థం ఈ స్టాళ్లను రెండు రోజుల పాటు (జూన్ 1, 2వ తేదీలలో) తెరచి ఉంచాలని ప్రభుత్వం భావిస్తుంది. అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఉద్యోగులకు 51 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : పే రివిజన్ కమిషన్ చైర్మన్ ఎన్ శివశంకర్ ను కలిసి తెలంగాణ ఉద్యోగుల సంఘం పక్షాన నివేదిక అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మార్త రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవేందర్, రాష్ట్ర కార్యదర్శి ఆకుల వెంకటరావులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మార్త రమేష్ మాట్లాడుతూ 20 ప్రతిపాదనలతో కూడిన నివేదిక ఇవ్వడం జరిగిందని, వారి నివేదికలో పొందుపరిచిన ప్రతిపాదనలను తెలియజేశారు. 51% ఫిట్మెంట్ ఇవ్వాలి.36,000 కనీస వేతనం, 5,00,000 గరిష్ట వేతనంతో వేతన స్థిరీకరణను ఏర్పాటు చేయాలని, అప్రయత్న పదోన్నతిని 5/10/15/20/25 సంవత్సరాలుగా మార్పు చేయాలని కోరారు.హెచ్ఆర్ఏ అలవెన్స్ ను 12%, 14.5% 20%, 30% పాత పద్దతిలో పునరిద్దించాలని, రిటైర్మెంట్ గ్రాట్యుటీని 25 లక్షలకు పెంచాలని, ప్రతి సంవత్సరం పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పదోన్నతులకు సంబంధించిన క్యాలెండర్ విడుదల చేయాలని, డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వడానికి ఉన్న వివిధ రకాల షరతులు సడలించాలని, ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ రోజునాడే అన్ని రకాల చెల్లింపులు చేపట్టాలని కోరారు. ప్రతి ఉద్యోగి ఎంప్లాయ్ హెల్త్ కార్డు వినియోగించుకునే విధంగా వెంటనే అమలు చేయాలి అదేవిధంగా ప్రతి హాస్పిటల్లో వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని, సి.పి.యస్. విధానాన్ని రద్దు చేస్తూ, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.. రిటైర్మెంట్ గ్రాట్యుటీని ప్రస్తుతమున్న రూ.16,00,000/-ల నుండి రూ.24,00,000/-లకు పెంచాలని, వాలంటరీ రిటైర్మెంట్ సర్వీస్ ను 20 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. సర్వీస్ లో చనిపోయిన ఉద్యోగి యొక్క కుటుంబ సభ్యులలో కారుణ్య నియామకమునకు అర్హులు లేనిచో, ఆ కుటుంబానికి 4వ తరగతి ఉద్యోగి అయితే రూ.8,00,000/- లు, ఎన్.బి.వొ.లకు రూ. 12,00,000/-లు మరియు గెజిటెడ్ అధికారులకు రూ.16,00,000/-లు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల / ఉపాధ్యాయుల తండ్రి / తల్లి మరణించినప్పుడు కర్మకాండలు నిర్వహించడానికి 15 రోజుల వేతనంతో కూడిన ప్రత్యేక సెలవు మంజూరి చేయాలని,. స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్లు (8) వరకు మంజూరు చేయాలని, ఎల్.టి.సి. ని 2 సంవత్సరాలకు ఒకసారి ఉద్యోగికి అతని మూల వేతనం నకు సమానంగా చెల్లించాలి.చైల్డ్ కేర్ లీవ్ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుగా మహిళా ఉద్యోగులకు ఇవ్వాలి. తల్లి లేని పక్షంలో తండ్రికి అవకాశం కల్పించాలని కోరారు.అంత్య క్రియలకు అయ్యే ఖర్చును ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.20,000/-ల నుండి రూ.50,000/- లకు పెంచాలి. పి.ఆర్.సి. కమిటి నివేదికను జాప్యం లేకుండా నిర్ణీత గడువులోనే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించి వేతన సవరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చైర్మన్ శివశంకర్ తెలంగాణ ఉద్యోగుల సంఘం నివేదికలో ఉన్న ప్రతిపాదనలన్నీ పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించారని డాక్టర్ మార్త రమేష్ తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా

తెలంగాణ బ్యూరో , ప్రతినిధి : రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్ లకు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ చట్టం కేసులను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2 వ తేదీన జరిపే రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జీఏడీ, వ్యవసాయ శాఖల కార్యదర్శి రఘునందన్ రావు కూడా పాల్గొన్న ఈ టెలీ కాన్ఫరెన్స్ లో సి.ఎస్ మాట్లాడుతూ, ప్రస్తుత వానాకాలం సీజన్ కు సంబంధించి గత సంవత్సరం కన్నా అధిక మొత్తం లో వివిధ రకాల పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాల పంపిణీ లో ఏవిధమైన ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణా లో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని అన్నారు. వీటితోపాటు జీలుగ విత్తనాలు కూడా కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్ శాఖల అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనికీ చేయించాలని, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. దీనితోపాటు, గోదాములు, విత్తన విక్రయ కేంద్రాలవద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను అక్కడే నియమించాలని సూచించారు.

జూన్ మాసాంతం వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్లు ప్రతీ రోజూ విత్తన పంపిణీలపై సమీక్షించడంతోపాటు విధిగా ఆకస్మిక తనికీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలని అన్నారు.


రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వారిలో విశ్వాసం కల్పించాలన్నారు. ఇతర రాష్ట్రాలనుండి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారిం చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలని సి.ఎస్ అన్నారు.

జూన్ 2 న జిల్లా కలెక్టర్లచే పతాకావిష్కరణ.తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండవ తేదీన, రాష్ట్ర అవతరణకై అమరులైన వారికి నివాళులు అర్పించిన అనంతరం, జిల్లా కలెక్టర్లు జాతీయ పతాకావిష్కరణ గావించాలని సి.ఎస్ శాంతి కుమారి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను, ఇతర ప్రముఖులను, జిల్లా అధికారులను ఆహ్వానించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమంలో అమర వీరులైన వారి కుటుంబ సభ్యులకు, ఉద్యమ కారులకు జిల్లా కలెక్టర్ల ద్వారా ఆహ్వానం పంపుతున్నట్లు తెలియాజేశారు.



# మోడీ ధ్యానం



● కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ● ఆగ్రా నుండి కాశీ వరకు

● పార్లమెంట్ ఎన్నికల వేళ మోడీ వినూత్న ధ్యానం

**సార్వత్రిక ఎన్నికలు దాదాపు ముగింపు దశకు వచ్చాయి. బుధవారం సాయంత్రం ఐదుగంటలకు రాజకీయ పార్టీల ప్రచారం ముగియనుంది. దాదాపు రెండున్నర నెలలపాటు రెస్ట్ లేకుండా సభలు, సమావేశాలు, రోడ్ షోలతో జాతీయ పార్టీల నేతలు బిజిబిజీ అయ్యారు. విశ్రాంతి కోసం నేతలు విదేశాలకు వెళితే ప్రధాని ధ్యానముద్రలోకి వెళ్లనున్నారు. 2019 ఎన్నికల ప్రచారం ముగియగానే ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ గుహకు చేరుకున్నారు ప్రధాని మోడీ. అక్కడ ధ్యానంలో నిమగ్నమయ్యారు.**

**ఈసారి ఆయన దృష్టి సౌత్ వైపు పడింది. ఈ సారి కన్యాకుమారిని ఎంచుకున్నారు. టూరిజం పరంగా ఇక్కడి ప్రాంతాలు బాగున్నాయని, ఈ నేపథ్యంలో మోడీ కన్యాకుమారిలో ధ్యానం చేయనున్నారు. గురువారం ఉదయం ఢిల్లీ నుంచి నేరుగా తిరువనంతపురానికి చేరుకున్న ఆయన అక్కడ నుంచి కన్యాకుమారికి వెళ్లి స్వామి వివేకానంద శిలాస్మారకం వద్ద మూడు రోజులపాటు మెడిటేషన్‌లో నిమగ్నం కానున్నారు.**

ప్రతి లోక్‌సభ ఎన్నికల తుది విడత పోలింగ్ సమయానికి ఏదైనా ఆధ్యాత్మిక క్షేత్రంలో ధ్యానం చేసే ట్రెండ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కంటిన్యూ చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళనాడులోని కన్యాకుమారిలో ఉన్న స్వామి వివేకానంద రాక్ మెమోరియల్‌లో ధ్యానం చేయబోతున్నారు. అలనాడు స్వామి వివేకానంద ధ్యానం చేసిన ధ్యాన



మండపంలో మే 30వ తేదీన సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీన సాయంత్రం వరకు మోదీ మెడిటేషన్ చేయనున్నారు. దాదాపు రెండు రోజుల పాటు ప్రధానమంత్రి ధ్యాన మండపంలోనే మెడిటేషన్ చేస్తూ గడపనున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా కన్యాకుమారికి వెళ్లారు సముద్ర మధ్యలో ఉన్న వివేకానంద స్మారకం వద్దకు పడవలో చేరుకున్నారు.. జూన్ ఒకటి సాయంత్రం వరకు అక్కడే ఉంటారు. ఉన్నట్లుండి సౌత్‌పై ప్రధాని మోడీ ఎందుకు ఫోకస్ చేసినట్టు అంటూ చర్చించుకోవడం నేతలు, ప్రజల వంతైంది. ఎన్నికల ప్రచారానికి ముందు తమిళనాడులోని రామేశ్వరం వచ్చారు ప్రధాని. ఆ తర్వాత అక్కడి నుంచి ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో అక్కడికి వస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దేశంలో లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గత కొన్ని నెలలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాల్లో విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి తరఫున, బీజేపీ ప్రచార బాధ్యతలు మొత్తం మోస్తున్న మోదీ దేశవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు, రోడ్ షోలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించారు. 7 విడతల్లో జరుగుతున్న ఈ లోక్‌సభ ఎన్నికలకు నరేంద్ర మోడీ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికల ప్రచారం పూర్తిగా ముగియనుండటంతో ప్రధాని నరేంద్ర మోదీ కాస్త విశ్రాంతి తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలోనే రెండు రోజులపాటు పూర్తిగా ధ్యానంలో మునిగిపోనున్నారు. తమిళనాడులోని కన్యాకుమారిలో ఉన్న వివేకానంద రాక్ మెమొరియల్ వద్ద మోదీ 48 గంటల పాటు ధ్యానం చేయనున్నారు. పార్వతీదేవి- గౌతమ బుద్ధుడు- వివేకానందుడు భగవాన్ శివుని కోసం ఎదురుచూస్తూ పార్వతీ దేవి ఒకే పాదంపై కన్యాకుమారిలో ధ్యానం చేశారని పురాణాలు చెబుతున్నాయి. గౌతమ బుద్ధుని జీవితంలో సారనాథ్ స్థూపానికి ఎంతటి ప్రాధాన్యత ఉందో, స్వామి వివేకానందుడి జీవితంలో కన్యాకుమారి రాక్ మెమోరియల్‌కు అంతటి ప్రాధాన్యం ఉంది. ఇక్కడ ధ్యానం చేసిన తర్వాతే స్వామి వివేకానందుడికి తన కర్తవ్యం బోధపడిందని చెబుతారు.

భారత దేశ నిర్మాణం కోసం ఏం చేయాలనేది అక్కడే ఆయన నిర్ణయించుకున్నారని అంటారు. అందుకే ఈసారి మెడిటేషన్ చేయడానికి స్వామి వివేకానంద రాక్ మెమోరియల్‌ను ప్రధాని మోదీ ఎంపిక చేసుకున్నారని తెలుస్తోంది.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181.**



### మన దేశంలో ప్రత్యేక స్థానం

కన్యాకుమారికి మన దేశంలో ప్రత్యేక స్థానం ఉంది. ఇది భారతదేశపు దక్షిణపు కొన. మన దేశంలోని తూర్పు, పశ్చిమ సముద్ర తీర ప్రాంతాలు కలిసే ప్రదేశం కన్యాకుమారి. హిందూ మహాసముద్రం, బంగాళాఖాతం, అరేబియా సముద్రం జలాలు కన్యాకుమారి వద్ద సంగమిస్తాయి. ఈ అద్భుత సీన్‌ను చూసేందుకు ఎంతోమంది పర్యాటకులు కన్యాకుమారికి వస్తుంటారు. కన్యాకుమారిలో సముద్ర తీరాన తమిళ సన్యాసి తిరువల్లువర్ ఏకశిలా విగ్రహానికి సమీపంలో ఈ శిల పురాతన కాలం నుంచి పవిత్ర స్థలంగా పరిగణించబడుతుంది. ఇక స్వామి వివేకానంద ధ్యానం, జ్ఞానోదయం కోసం 1892 లో డిసెంబర్ 24, 25, 26 తేదీల్లో సందర్శించిన జ్ఞాపకార్థం వివేకానంద రాక్ మెమోరియల్ కమిటీ ఈ ధ్యాన మందిరాన్ని నిర్మించింది. రెండు రోజులు కన్యాకుమారిలో ధ్యానం చేయడం ద్వారా ప్రధాని మోడీ దేశ సమైక్యతను చాటి చెప్పాలని భావిస్తున్నారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల టైంలో ప్రధాని మోడీ కేదార్‌నాథ్ గుహలో ధ్యానం చేసి యావత్ దేశం దృష్టిని ఆకర్షించారు. అంతకుముందు 2014 ఎన్నికల టైంలో శివాజీ ప్రతాప్‌గఢ్‌ను మోడీ సందర్శించారు. కాగా, దేశంలోని 543 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19న మొదలైన ఎన్నికల ప్రక్రియ జూన్ 1 తుది విడత పోలింగ్‌తో ముగియనుంది. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది.



### భారీ బందోబస్తు

కన్యాకుమారిలో ప్రధాని మోడీ ధ్యానం చేయనున్న సంగతి తెలిసిందే. మోడీ చేయబోయే ధ్యానం దృష్ట్యా దాదాపు 2 వేలమంది పోలీసులతో గట్టి భద్రతాచర్యలు చేపట్టారు. ప్రధాని భద్రతను పర్యవేక్షించే బృందాలు కన్యాకుమారికి చేరుకున్నాయి. మరోవైపు ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా, పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉండే కాలంలో మూడు రోజుల ధ్యానానికి జిల్లా కలెక్టర్ అనుమతి ఇవ్వడంపై డీఎంకే అభ్యంతరం తెలిపింది.

### బాక్స్ సౌత్ వైపు దృష్టి


రాజకీయ నేతల వెర్షన్ మరోలా ఉంది. కమలం పార్టీకి ఈసారి నార్త్‌లో నెగిటివ్ సంకేతాలు ఉన్నాయని, సౌత్‌లో పాజిటివ్ టాక్ ఉందని చెబుతున్నారు. ఈ క్రమంలో సౌత్ వైపు దృష్టి పెట్టి ఉండవచ్చని అంటున్నారు. అన్నట్లు ఆ మధ్య మాల్దీవుల విషయంలో కాస్త తేడాలు రావడంతో లక్షద్వీప్‌కు వెళ్లారు ప్రధాని మోడీ. ఆ ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు వేశారు. ఆ తరహాలో తమిళనాడులో ఏమైనా ప్లానింగ్ ఉందా అని చర్చించుకోవడం ప్రజల వంతైంది. బాక్స్ టివీలో ప్రసారం చేస్తే చర్యలు తీసుకోండి కన్యాకుమారిలో ప్రధాని నరేంద్ర మోదీ ధ్యానం చేస్తున్న దృశ్యాన్ని టీవీల్లో ప్రసారం చేస్తే తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తుందని, అది మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని ఉల్లంఘించడమే అవుతుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. కన్యాకుమారిలో స్వామి వివేకానందకు నివాళిగా నిర్మించిన స్మారక చిహ్నం వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ప్రధాని మోడీ ధ్యానం చేయబోతున్నారని బీజేపీ నేతలు చెప్తున్నారు. అయితే వాటిని ప్రసార మాద్యమాలలో చూపాలని వారంతా భావిస్తున్నారని ఇది కచ్చితంగా ఓటర్లను ప్రభావం చేయటమేనని మమత ఆరోపించారు.



### ఈసీకి ఫిర్యాదు

ప్రధాని నరేంద్ర మోడీ మే 30 నుంచి 48 గంటల పాటు ధ్యాన యాత్ర నిర్వహించి, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను ఉల్లంఘించి, నిశ్శబ్ద కాల ఆంక్షలను అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది.

మీడియా ద్వారా. కాంగ్రెస్ నేతలు రణదీప్ సుర్జేవాలా, అభిషేక్ సింఘ్వీ, సయ్యద్ నసీర్ హుస్సేన్‌లతో కూడిన ప్రతినిధి బృందం ఎన్నికల కమిషన్‌ను కలిసి మోడల్ కోడ్ ఉల్లంఘనలకు పాల్పడిందన్న ఫిర్యాదులతో కూడిన మెమోరాండంను అందజేసింది.





# కార్ల్‌సన్‌కు ప్రజ్ఞానంద షాక్!

భారత చెస్ చిచ్చర పిడుగు ఆర్. ప్రజ్ఞానంద మరో సంచలన విజయాన్ని అందుకున్నాడు. నార్వే చెస్ టోర్నీలో మరోసారి వరల్డ్ నెంబర్ 1 మాగ్నస్ కార్ల్సన్కు షాకిచ్చాడు. అయితే, ఈసారి మాగ్నస్ కార్ల్సన్ను అతని సొంతగడ్డపై ఓడించడం విశేషం. నార్వేలోని స్టావెంజర్ వేదికగా బుధవారం అర్ధరాత్రి జరిగిన మూడో రౌండ్ క్లాసికల్ విభాగంలో 14వ ర్యాంకర్ ప్రజ్ఞానంద 37 ఎత్తుల్లోనే కార్ల్సన్ను చిత్తు చేశాడు.

ఆరుగురు చెస్ ప్లేయర్లు పోటీ పడుతున్న ఈ టోర్నీలో ఓపెన్ సెక్షన్ విభాగంలో ప్రజ్ఞానంద అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. తెల్లపావులతో ఆడిన ప్రజ్ఞానంద కార్ల్సన్ను ఓడించి మొత్తం 9 పాయింట్లకు 5.5 పాయింట్స్తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అమెరికన్ గ్రాండ్మాస్టర్ ఫాబియో కరౌనా రెండో స్థానంలో నిలిచాడు.

క్లాసికల్ విభాగంలో కార్ల్సన్పై ప్రజ్ఞానందకు ఇదే తొలి విజయం. ప్రజ్ఞానంద చేతిలో ఓడిన మాగ్నస్ కార్ల్సన్ ఓపెన్ సెక్షన్లో ఐదో స్థానం నుంచి ఆరో స్థానానికి పడిపోయాడు. ప్రజ్ఞానంద చాలా ప్రశాంతంగా ఆడి విజయాన్ని సాధించాడు. తెల్లపావులతో కార్ల్సన్ ఓడించి కీలక మూడు పాయింట్స్ అందుకున్నాడు. గతేడాది జరిగిన ప్రపంచకప్లో మాగ్నస్ కార్ల్సన్ చేతిలో ఓడిన ప్రజ్ఞానందకు ఈ విజయం పెద్ద ప్రోత్సాహంగా మారనుంది.

కార్ల్సన్ను ఓడించిన నాలుగో భారత ఆటగాడిగా ప్రజ్ఞానంద నిలిచాడు. మహిళల విభాగంలో ప్రజ్ఞానం సోదరి ఆర్ వైశాలి అగ్రస్థానంలో కొనసాగుతోంది.

## టీమిండియా హెడ్ కోచ్ పదవి

# బీసీసీఐకి గంగూలీ కీలక సలహా!



టీమిండియా తదుపరి హెడ్ కోచ్ను ఎంపిక చేసే విషయంలో కాస్త తెలివిని ప్రదర్శించాలని బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ సూచించాడు. టీమిండియా తదుపరి హెడ్ కోచ్ ఎంపిక ప్రక్రియపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన గంగూలీ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

'ఒక ఆటగాడి జీవితంలో కోచ్ పదవి చాలా కీలకమైంది. హెడ్ కోచ్ అనేవారు మెంటార్గా, కనికరం లేని శిక్షణతో ఆటగాళ్లను అత్యుత్తమ ఆటగాళ్లుగా తీర్చిదిద్దాల్సి ఉంటుంది. వ్యక్తిత్వపరంగానూ ఆటగాళ్లను మార్చాల్సిన అవసరం ఉంటుంది. కోచ్ పదవి కోసం ఎంపిక చేసేటప్పుడు కాస్త తెలివిని ప్రదర్శించాలి'అని గంగూలీ ట్వీట్ చేశాడు. ప్రస్తుతం హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవి కాలం టీ20 ప్రపంచకప్ 2024తో ముగియనుంది. ఈ లోగా బీసీసీఐ కొత్త కోచ్ ఎంపికను పూర్తి చేసి జూలై 1 నుంచి బాధ్యతలు అప్పగించాల్సి ఉంటుంది. ఇప్పటికే బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించింది. గత సోమవారంతోనే దరఖాస్తుల గడువు కూడా ముగిసింది. టీమిండియా తదుపరి హెడ్ కోచ్గా గౌతమ్ గంభీర్ నియామకం పూర్తయినట్లు కూడా వార్తలు వచ్చాయి. కానీ గంభీర్ మాత్రం తాను కేకేఆర్ మెంటార్గానే కొనసాగనున్నట్లు స్పష్టం చేశాడు. దాంతో ఆశిష్ నెహ్రాతో పాటు విదేశీ కోచ్లు టీమిండియా హెడ్ కోచ్ పదవి బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సౌరవ్ గంగూలీ తెలివిని ప్రదర్శించాలని ట్వీట్ చేయడం చర్చనీయాంశమైంది. గౌతమ్ గంభీర్ను నియమించారనే వార్తలతోనే గంగూలీ ఈ ట్వీట్ చేశాడనే ప్రచారం జరుగుతోంది. గంభీర్ను టీమిండియా హెడ్ కోచ్గా ఎంపిక చేయడంపై మాజీ క్రికెటర్లు వ్యతిరేకిస్తున్నారు. హర్భజన్ సింగ్ సైతం ఇదే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఆశిష్ నెహ్రాను తదుపరి హెడ్ కోచ్గా నియమించాలని చెప్పాడు. టీమిండియా హెడ్ కోచ్ పదవి కోసం బీసీసీఐకి మొత్తం 3వేల అప్లికేషన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో చాలా వరకు ఫేక్ అప్లికేషన్స్ ఉన్నాయని జాతీయ మీడియా పేర్కొంది. భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు సన్నీలియోన్, సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఫేక్ అప్లికేషన్స్ వచ్చినట్లు కథనాలు వచ్చాయి.

# ష్.. పీవీ సింధు ఓటమి!



పారిస్ ఒలింపిక్స్ 2024 ముంగిట భారత స్టార్ షట్లర్ పీవీ సింధు పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. సింగపూర్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో సింధు పోరాటం రెండో రౌండ్లోనే ముగిసింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో సింధు 21-13, 11-21, 20-22 తేడాతో వరల్డ్ నెంబర్ 3 ర్యాంకర్ కరోలినా మారిన్(స్పెయిన్) చేతిలో పోరాడి ఓడింది.

గంటా 8 నిమిషాలు పాటు సాగిన ఈ పోరులో పీవీ సింధు విజయం కోసం ఆఖరి వరకు పోరాడింది. తొలి గేమ్లో అద్భుత ప్రదర్శన కనబర్చిన సింధు పూర్తి ఆధిపత్యం చెలాయించింది. దాంతో 21-13తో తొలి గేమ్ను సొంతం చేసుకుంది. కానీ రెండో గేమ్లో పుంజుకున్న రియో ఒలింపిక్స్ విజేత కరోలినా మారిన్ వరుస పాయింట్లతో చెలరేగింది.

సింధుకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పూర్తి ఆధిపత్యం చెలాయించిన స్పెయిన్ షట్లర్.. 11-21 తేడాతో రెండో గేమ్ను సొంతం చేసుకుంది. దాంతో డిసైడర్ గేమ్ ఆడాల్సి రాగా.. ఈ వరల్డ్ బెస్ట్ షట్లర్ హోరాహోరీగా తలపడ్డారు. మధ్యలో పుంజుకున్న సింధు వరుసగా పాయింట్లు సాధించి 18-15 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. దాంతో సింధు విజయం లాంఛనమేనని అంతా భావించారు. కానీ అనూహ్యంగా పుంజుకున్న కరోలినా మారిన్ వరుస పాయింట్లతో 20-22తో గేమ్ను సొంతం చేసుకోవడంతో పాటు మ్యాచ్ను కైవసం చేసుకుంది. మరో రెండు నెలల్లో పారిస్ ఒలింపిక్స్ ప్రారంభం కానుండగా.. సింధు వరుస వైఫల్యాలు బ్యాడ్మింటన్ అభిమానులను కలవరపాటుకు గురి చేస్తున్నాయి.

# పాకిస్థాన్‌పై భారత క్రికెటర్ సంచలన పోస్ట్!

టీమిండియా క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ స్టార్ ప్లేయర్ రాహుల్ తెవాటియా సోషల్ మీడియా వేదికగా సంచలన పోస్ట్ షేర్ చేశాడు. ఓ వైపు దేశవ్యాప్తంగా ఉన్న సెలెబ్రిటీలు అంతా.. పాలస్తీనాపై ఇజ్రాయెల్ జరువుతున్న దాడులను ఖండిస్తూ పోస్టు పెడుతున్నారు.


గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ జరువుతున్న దాడులను ఉద్దేశించి సెలెబ్రిటీలు అంతా 'అందరి కళ్లు రఫాపైనే ఉన్నాయి'అనే ఫొటోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తున్నారు. అయితే రాహుల్ తెవాటియా మాత్రం పాకిస్థాన్లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాల అంశాన్ని లేవనెత్తారు. 'అందరి దృష్టి పాకిస్థాన్లోని హిందువులపై ఉంది'అని ఇన్స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్నాడు.

రాహుల్ తెవాటియా పోస్ట్కు నెటిజన్లు సానుకూలంగా స్పందిస్తున్నారు. పాకిస్థాన్లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలను ధైర్యంగా లెవనెత్తడంపై తెవాటియాను ప్రశంసిస్తున్నారు. భారత్లోని ప్రముఖులు అంతా రాహుల్ తెవాటియాను చూసి నేర్చుకోవాలని నెటిజన్లు హితవు పలుకుతున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్గా మారింది.

రఫాలోని ఓ శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ దాడి చేయగా.. పిల్లలు, మహిళలు సహా 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రతీ ఒక్కరిని కలిచివేసాయి. ఈ క్రమంలోనే భారత్కు చెందిన ప్రముఖులు పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ పోస్టు పెడుతున్నారు. దాంతో 'అందరి కళ్లు రఫాపైనే ఉన్నాయి' అనే ఫోటో ట్రెండింగ్లో నిలిచింది.

రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్దే కూడా ఈ పోస్ట్ను షేర్ చేసింది. తీవ్ర విమర్శలు రావడంతో తొలగించింది. హిందువులపై దాడి జరిగినప్పుడు స్పందించారా? అంటూ కొంతమంది నెటిజన్లు రితికా సజ్దే ట్రోలింగ్కు దిగారు. కశ్మీర్ పండిట్లు, మణిపూర్లో హింసతో పాటు దేశంలో నెలకొన్న అనేక సమస్యలపై ఎప్పుడైనా స్పందించారా? అని రితికాను నిలదీసారు.

రితికాతో పాటు సినీతారలు సమంత, త్రిష, మాళవికా మోహనన్, రష్మిక, దుల్కర్ సల్మాన్, పార్వతి తిరువొత్తు, అమీ జాక్సన్, అలియా భట్, కరీనాకపూర్, ప్రియాంకా చోప్రా, వరుణ్ ధావన్, సోనాక్షి సిన్హా, దియా మీర్జా, త్రిప్తి డిమ్రిలు సోషల్ మీడియా వేదికగా తమ సంఘీభావాన్ని ప్రకటించారు.




# ఒసాక ఇంటికి.. అల్కరాస్ జోరు!



ఫ్రెంచ్ ఓపెన్ 2024 టెన్నిస్ టోర్నీలో సంచన ఫలితాలు నమోదయ్యాయి. మహిళల మాజీ నెంబర్వన్, జపాన్ స్టార్ నవోమి ఒసాక కథ రెండోరౌండ్లోనే ముగిసింది. తల్లయ్యాక తొలి గ్రాండ్స్లామ్ టైటిల్ బరిలో నిలిచిన ఈ జపాన్ స్టార్కు డిఫెండింగ్ చాంపియన్ ఇగా స్వియటెక్ షాకిచ్చింది. పురుషుల విభాగంలో నోవాక్ జకోవిచ్ శుభారంభం చేయగా.. అల్కారజ్, సిట్సిపాస్ మూడో రౌండ్కు చేరారు.

**హోరా హోరీ పోరు..**

బుధవారం హోరాహోరీగా సాగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్లో టాప్సీడ్ ఇగా స్వియటెక్(పోలాండ్) 7-6(7-1), 1-6, 7-5తో నాలుగుసార్లు గ్రాండ్స్లామ్ చాంపియన్ అయిన ఒసాకపై పోరాడి గెలిచింది. గంటా 9 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన తొలి సెట్లో ఈ ఇద్దరూ టెన్నిస్ స్టార్స్ గొప్పగా పోరాడారు. విన్నర్లతో ఆధిపత్య చెలాయించిన స్వియటెక్ మూడో గేమ్ బ్రేక్ సాధించి ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ ఒసాక అద్భుతంగా పుంజుకొని గట్టి పోటీనిచ్చింది. ఈ ఇద్దరూ సర్వీస్లు నెలబెట్టుకోవడంతో పోరు టైబ్రేకర్కు మళ్లింది. ఇందులో స్వియటెక్కు తిరుగులేకుండా పోయింది.

**స్వియటెక్ అసాధారణ పోరాటం..**

రెండో సెట్లో 26 ఏళ్ల ఒసాక అసాధారణ ప్రదర్శన కనబర్చింది. క్రాస్ కోర్ట్ షాట్లతో స్వియటెక్ను చిత్తు చేసింది. ఈ సెట్లో ఒక్క గేమ్ మాత్రమే కోల్పోయిన ఒసాక 32 నిమిషాల్లోనే సెట్ ముగించింది. డిసైడర్గా మారిన మూడో సెట్లో ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. ఓ దశలో ఒసాక 5-2తో గెలువు దిశగా సాగింది. కానీ స్వియటెక్ గొప్పగా పుంజుకుంది. వరుసగా 5 సెట్లు గెలిచి విజయాన్ని అందుకుంది.

ఇతర మహిళల సింగిల్స్లో 3వ సీడ్, అమెరికా టీనేజ్ సెన్సేషన్ కొకొ గాఫ్ 6-3, 6-4తో జిదాన్సెక్పై, 8వ సీడ్ జెబ్యూర్ 6-3, 1-6, 6-3తో కమిలియాపై విజయం సాధించి మూడోరౌండ్ చేరారు. ఇక, మహిళల 21వ సీడ్ గార్సియా, 26వ సీడ్ బౌల్టర్ రెండో రౌండ్లో పరాజయం చవిచూసి ఇంటిదారి పట్టారు.

**జకోవిచ్ బోణీ..**

ఇక పురుషుల డిఫెండింగ్ చాంపియన్ నొవాక్ జకోవిచ్ శుభారంభం చేశాడు. మంగళవారం అర్ధరాత్రి తర్వాత జరిగిన మ్యాచ్లో జకోవిచ్ 6-4, 7-6 (3), 6-4తో లోకల్ ప్లేయర్ పియరీ హెర్బర్ట్పై గెలిచి రెండోరౌండ్ చేరాడు. మిగతా స్టార్ ఆటగాళ్లలో అల్కారజ్ 6-3, 6-4, 2-6, 6-2తో జాస్పెర్ జోంగ్పై, 6వ సీడ్ రుబ్లెవ్ 6-3, 6-4, 5-3తో మార్టినెజ్పై, 9వ సీడ్ సిట్సిపాస్ 6-3, 6-2, 6-7 (7), 6-4 డానియల్పై గెలిచి మూడోరౌండ్లో ప్రవేశించారు.

# ఫాఫ్ డుప్లెసిస్‌కు ఆర్సీబీ గుడ్ బై.. కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ!



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మళ్లీ ఆ జట్టు సారథ్య బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని టీమిండియా మాజీ ఓపెనర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా తెలిపాడు. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ నేపథ్యంలో తన యూట్యూబ్ చానెల్ వేదికగా ఆర్సీబీ జట్టు గురించి చర్చించిన ఆకాశ్ చోప్రా.. ఆ జట్టు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల వివరాలు వెల్లడించాడు.

ప్రస్తుత కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్తో పాటు విధ్వంసకర బ్యాటర్ గ్లేన్ మ్యాక్స్వెల్లను ఆ జట్టు వదిలేసే అవకాశం ఉందన్నాడు. ఈ క్రమంలోనే విరాట్ కోహ్లీ మళ్లీ సారథ్య బాధ్యతలు చేపడుతాడని అభిప్రాయపడ్డాడు. ఒకవేళ కోహ్లీ సారథ్య బాధ్యతలు స్వీకరించేందుకు సుముఖంగా లేకుంటే.. ఆ జట్టు మెగా వేలంలో కొత్త కెప్టెన్ను కొనుగోలు చేయాల్సి ఉంటుందని చెప్పాడు.

**ఫాఫ్ డుప్లెసిస్కు గుడ్ బై..**

'ఆర్సీబీ ముందుగా రిటైన్ చేసుకునే ఆటగాడు విరాట్ కోహ్లీ. ఈ విషయంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. మరో మూడేళ్ల పాటు కోహ్లీ ఆర్సీబీలో కొనసాగాలంటే.. రిటైన్ చేసుకోవాల్సిందే. నాకు తెలిసి విరాట్ కోహ్లీ మళ్లీ సారథ్య బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. లేదంటే ఆ జట్టు వేలంలో మరో కెప్టెన్ను

కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ప్రస్తుత కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ను ఆర్సీబీ రిటైన్ చేసుకోదు. ఎందుకంటే అతని వయసు దృష్ట్యా ఫాఫ్ డుప్లెసిస్ను వదులుకోనుంది. ఒక్క ఏడాది కోసం ఏ జట్టు అయినా మూడేళ్ల భవిష్యత్తును పణంగా పెట్టదు. ఈ క్రమంలోనే ఆర్సీబీ రిటెన్షన్ జాబితాలో ఫాఫ్ డుప్లెసిస్ ఉండదని భావిస్తున్నా. అతన్ని వదిలేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

**మ్యాక్సీకి కూడా టాటా..**

అలాగే గ్లేన్ మ్యాక్స్వెల్ను కూడా ఆర్సీబీ రిటైన్ చేసుకోదు. అతనికి గుడ్బై చెప్పనుంది. అతనితో పాటు అల్జారీ జోసెఫ్, లాకీ ఫెర్గూసన్లను వదిలేయనుంది. ఆస్ట్రేలియా స్టార్ ఆల్రౌండర్ కామెరూన్ గ్రీన్ను ఆర్సీబీ తీసుకునే ఛాన్స్ ఉంది. పేస్ ఆల్రౌండర్ అయిన అతను చుట్టూనే టీమ్ను బిల్డ్ చేయనుంది. అతను వేలంలోకి వెళ్తే సునాయసంగా రూ.14-15 కోట్లు పలుకుతాడు. బ్యాటింగ్, బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉన్న అతని కోసం ఫ్రాంచైజీలు ఎగబడుతాయి.

**రేసులో రజత పటీదార్..**

రజత్ పటీదార్ను కూడా ఆర్సీబీ రిటైన్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అతను వేలంలోకి వెళ్తే రూ. 5-6 కోట్లు సునాయసంగా పలుకుతాడు. యశ్ దయాల్, మహమ్మద్ సిరాజ్లను కూడా రిటైన్ చేసుకునేందుకు పరిశీలించవచ్చు. వీరు మినహా మిగతా ఆటగాళ్లను రిటైన్ చేసుకోవాల్సిన అవసరం ఆర్సీబీకి లేదు. ముగ్గురు లేదా నలుగురిని రిటైన్ చేసుకుంటే సరిపోతుంది. అంత కంటే ఎక్కువగా కావాలనుకుంటే రైట్ టూ మ్యాచ్ కింద తీసుకోవచ్చు.'అని ఆకాశ్ చోప్రా చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2024 సీజన్లో ఆర్సీబీ మరోసారి ప్లే ఆఫ్స్లోనే వెనుదిరిగినా.. అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకుంది. అభిమానులు తలెత్తుకునేలా సంచలన ప్రదర్శన చేసింది.

ఫస్టాఫ్ సీజన్లో 8 మ్యాచ్లకు ఒకే ఒక్క విజయం సాధించిన ఆర్సీబీ.. సెకండాఫ్లో మాత్రం దుమ్మురేపింది. అనూహ్యంగా పుంజుకొని వరుసగా 6 మ్యాచ్లు గెలిచి ప్లేఆఫ్స్ బెర్త్ దక్కించుకుంది. రాజస్థాన్ రాయల్స్తో జరిగిన కీలక ఎలిమినేటర్ మ్యాచ్లో ఆర్సీబీ ఓటమిపాలై టైటిల్ గెలిచే అవకాశాలను చేజార్చుకుంది.

# అంబటి రాయుడు భార్య, పిల్లలకి హత్యాచార బెదిరింపులు!



టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడి కుటుంబానికి అత్యాచారం, హత్య బెదిరింపులు వస్తున్నాయని అతని సన్నిహితులు తెలిపారు. ఐపీఎల్ 2024 సీజన్ వైఫల్యం నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ), ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై రాయుడు వరుసగా విమర్శలు గుప్పించాడు.

ఆరెంజ్ క్యాప్లతో టైటిల్ గెలవలేమని విరాట్ కోహ్లీ ప్రదర్శనను ఎగతాళి చేశాడు. ప్లే ఆఫ్స్ చేరితేనే టైటిల్ గెలిచిందనే రీతిలో ఆర్సీబీ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారని సెటైర్లు పేల్చాడు. వరుసగా ఆర్సీబీనే టార్గెట్ చేస్తూ మాట్లాడటంతో రాయుడిపై ఆ జట్టు అభిమానులు ట్రోలింగ్కు దిగారు. జుగుప్సాకరమైన రీతిలో రాయుడిని బండ బూతులు తిట్టారు.

కొందరైతే అతని కుటుంబ సభ్యులను చంపేస్తామని, రాయుడి కూతుళ్లను అత్యాచారం చేస్తామని కామెంట్స్ చేశారు. ఈ విషయాన్ని రాయుడు స్నేహితుడు సామ్ పాల్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ బెదిరింపులతో రాయుడి కుటుంబం తీవ్ర భయాందోళనకు గురువుతుందని, బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఇన్స్టాగ్రామ్ వేదికగా పోలీసులను కోరాడు.'ఓ జట్టును విమర్శిస్తూ రాయుడి చేసిన కామెంట్స్ను కొందరు అభిమానులు వ్యక్తిగతంగా తీసుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారు. మొదట్లో నేను, రాయుడు వీటిని చూసి నవ్వుకున్నాం. కానీ రాయుడి సతీమణి విద్య ఏడాది, నాలుగేళ్ల వయసున్న కూతుళ్లను హత్యాచారం చేస్తామని బెదిరిస్తున్నారని తెలిపింది. జుగుప్సాకరమైన ట్రోలింగ్తో ఆమెను తీవ్రంగా హింసిస్తున్నారు. వీరిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి.'అని రాయుడు స్నేహితుడు సామ్ పాల్ ఇన్స్టాగ్రామ్లో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. అయితే ఈ వ్యవహారంపై అంబటి రాయుడు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. సోషల్ మీడియా వేదికగా కూడా ఎలాంటి పోస్ట్ పెట్టలేదు. గతంలో విరాట్ కోహ్లీ కుటుంబం కూడా ఇలాంటి బెదిరింపులనే ఎదుర్కొంది. అతని కూతురు వామికాను అత్యాచారం చేస్తామని ఓ నెటిజన్ బెదిరంచగా.. అతన్ని పోలీసులు అరెస్ట్ చేశారు.

ఐపీఎల్ రిటైర్మెంట్ అనంతరం కామెంటేటర్గా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన రాయుడు.. సీఎస్కే మాజీ ఆటగాడిగా ఆ జట్టుపై విపరీతమైన అభిమానాన్ని చాటుకున్నాడు. కామెంట్రీలోనూ సీఎస్కే, ధోనీపై ప్రశంసల జల్లు కురిపిస్తూ ఇతర జట్లపై విమర్శలు గుప్పించాడు. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ను ఓడించి ఆర్సీబీ ప్లే ఆఫ్స్ చేరినప్పటి నుంచి ఆ జట్టుపై ఉద్దేశపూర్వకంగానే విమర్శలు గుప్పించాడు.

అంబటి రాయుడి అభిప్రాయాలు ఆర్సీబీ అభిమానులను రెచ్చగొట్టాయి. సహచర కామెంటేటర్లకు కూడా రాయుడి మాటలు కోపాన్ని తెప్పించాయి. ఈ క్రమంలోనే కెవిన్ పీటర్సన్, వరుణ్ ఆరోన్ రాయుడిని తప్పుబట్టారు. పీటర్సన్ అయితే అతన్ని ఓ జోకర్గా అభివర్ణించాడు. వరుణ్ ఆరోన్.. ఆర్సీబీ గెలుపును రాయుడు జీర్ణించుకోలేకపోతున్నాడని చెప్పాడు.

# టీ20 క్రికెట్‌లో సూర్యకుమార్ అరుదైన ఘనత!

భారత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ అరుదైన ఘనత సాధించాడు. అతడు 2024 'టీ20 క్రికెటర్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికయ్యాడు. 2023లో టీ20 ఫార్మాట్లో సూర్య ప్రదర్శనకుగాను అతడికి ఈ అవార్డు వరించింది. గతేడాది 17 ఇన్నింగ్స్లో సూర్య 155.95 స్ట్రైక్ రేటుతో 733 రన్స్ చేశాడు.

అంతేకాకుండా ఐసీసీ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ జట్టుకు కెప్టెన్ గా కూడా ఎంపికయ్యాడు. దీంతో ఐసీసీ క్యాప్ అండ్ అవార్డ్ తో దిగిన ఫొటో ఒకటి సోషల్ మీడియాలో బుధవారం షేర్ చేశాడు. 'గ్రేట్ఫుల్' అంటూ మిస్టర్ 360 చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును వరుసగా రెండోసారి అందుకున్న తొలి భారత క్రికెటర్గా సూర్య నిలిచాడు.

ఇక టీ20 ర్యాంకింగ్స్లోనూ సూర్య నెం.1 స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం 861 రేటింగ్ పాయింట్లతో సూర్య అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆ తరువాత వరుసగా ఫిలిప్ సాల్ట్, మహ్మద్ రిజ్వాన్, బాబర్ ఆజం, మార్క్రమ్ ఉన్నారు. ఇదిలాఉంటే.. ప్రస్తుతం సూర్యకుమార్ టీ20 వరల్డ్కప్కి సన్నద్ధమవుతున్నాడు. టోర్నీలో పాల్గొనేందుకు టీమిండియా బృందంతో ఇప్పటికే అమెరికా చేరుకున్నాడు.

**నం.01 ర్యాంకుతోనే టీ20 వరల్డ్కప్లోకి టీమిండియా**

టీ20 వరల్డ్కప్లోకి భారత జట్టు నం.01 ర్యాంకుతోనే అడుగుపెట్టనుంది. తాజాగా ప్రకటించిన ఐసీసీ టీమ్ ర్యాంకుల్లో భారత్ అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే.

ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, వెస్టిండీస్, న్యూజిలాండ్ ఉన్నాయి. వీటిలో ఇంగ్లండ్, విండీస్ ఇప్పటివరకు చెరో రెండుసార్లు టీ20 ప్రపంచకప్ ట్రోఫీ గెలిచాయి. ఇక భారత్, ఆసీస్ ఒక్కోసారి టైటిల్ నెగ్గాయి.



## "భజే వాయు వేగం" తప్పకుండా ప్రేక్షకుల్ని అలరిస్తుంది




ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోష నల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శ కుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. సెన్సార్ నుంచి యూఏ సర్టిఫికెట్ పొంది రేపు వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది "భజే వాయు వేగం" సినిమా. ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేస్తోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేర్లపాక గాంధీ మాట్లాడుతూ – ప్రశాంత్ మంచి టైటిల్ ఉంటే చెప్పన్నా అని అడిగేవాడు. తన సినిమాకు "భజే వాయు వేగం" వంటి మంచి టైటిల్ పెట్టుకున్నాడు. ఈ 31తో ప్రశాంత్ లైఫ్ మారిపోతుంది. మంచి పార్టీ చేసుకుం దాం. కార్తికేయ కష్టం ఈ సినిమా ట్రైలర్‌లోని ప్రతి ఫ్రేమ్‌లో తెలుస్తోంది. కార్తికేయకు, హీరోయిన్ ఐశ్వర్యకు నా బెస్ట్ విశెస్ చెబుతున్నా. ఈ ఈవెంట్ కు నేను వచ్చేందుకు యూవీ సంస్థ కారణం. ఈ సినిమా వంశీ, ప్రమోద్, విక్కీ అన్నకు మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు.

## "తుఫాన్" టీజర్ లాంచ్



వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్ కు దగ్గరైన హీరో విజయ్ ఆంటోనీ తుఫాన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రీసెంట్‌గా ఆయన లవ్ గురు సినిమా తెలుగులో మంచి సక్సెస్ సాధించింది. తుఫాన్ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ లో తుఫాన్ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. తనను చిన్న చూపు చూసే సమాజం భవితను మార్చిన ఓ వ్యక్తి కథ ఇది. ప్రస్తుతం తుఫాన్ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. ఓ దీవి నేపథ్యంగా సాగే ఈ సినిమా షూటింగ్ ను అండమాన్, దయ్యూ డమన్ లలో జరిపారు. జూన్ లో ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురానున్నారు. తాజాగా "తుఫాన్" సినిమా టీజర్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ – "తుఫాన్" యాక్షన్ ప్యాక్డ్ మూవీ. అన్ని వర్గాల ఆడియెన్స్‌కు నచ్చుతుంది. మా ప్రొడ్యూసర్స్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మించారు. మా డైరెక్టర్ విజయ్ మిల్టన్ సినిమాటోగ్రాఫర్‌గా చాలా సినిమాలు చేశారు. తెలుగులో వచ్చిన ప్రేమిస్తే చిత్రానికి ఆయనే సినిమాటోగ్రాఫర్. విజయ్ తో కలిసి పనిచేయడ హ్యాపీగా ఉంది. భాష్యశ్రీ నాతో కంటిన్యూగా ట్రావెల్ అవుతున్నారు.

## మహేష్ బాబు లాంచ్ చేసిన 'హరోం హర' ట్రైలర్

విభిన్న కథలని ఎంచుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపుని సంపాదించుకుంటున్న హీరో సుధీర్ బాబు తన అప్ కమింగ్ మూవీ 'హరోం హర'లో మరొక కొత్త ప్రయత్నం చేస్తున్నారు. ఎస్–ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల సినిమా



రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేసిన మేకర్స్, సూపర్ స్టార్ కృష్ణ జయంతి (మే 31) సందర్భంగా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సూపర్ స్టార్ మహేష్ బాబు సోషల్ మీడియా వేదికగా ట్రైలర్ ని లాంచ్ చేశారు. ట్రైలర్ గురించి సూపర్ స్టార్ మహేష్ బాబు తన సోషల్ మీడియా ద్వారా మాట్లాడుతూ.. హరోం హర స్క్రీన్ పైకి ఏం తీసుకువస్తుందో చూడాలని ఎదురు చూస్తున్నాను! ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది! సుధీర్‌బాబు అండ్ టీమ్‌కు శుభాకాంక్షలు' తెలియజేశారు. బ్లాక్ బస్టర్స్ డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, సంపత్ నంది ముఖ్య అతిథులుగా హాజరైన ట్రైలర్ లాంచ్ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ఆయుధాల ప్రాముఖ్యత గురించి సునీల్ చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్ తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. చిత్తూరు జిల్లా కుప్పం నేపథ్యంలో 1989 నాటి కథ ఇది. జీవితంలో ఎలాంటి పురోగతిలేని, సంతృప్తి చెందని సుబ్రహ్మణ్యంకు ఒక సువర్ణావకాశం లభిస్తుంది. గన్స్ దొరకనప్పుడు అతను గన్ స్మిత్ అవుతాడు. సిటీలో హింసాత్మక ఘటనలు పెరగడంతో పోలీసులు గన్ స్మిత్ వెంట పడతారు.

## "సత్యభామ"తో నా కెరీర్‌లో కొత్త ప్రయత్నం

'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "సత్యభామ". నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివా సరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. జూన్ 7న "సత్యభామ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ సినిమా ప్రెస్ మీట్ హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ – "సత్య



భామ" సినిమాతో నా కెరీర్‌లో కొత్త ప్రయత్నం చేశా. ఇలాంటి క్యారెక్టర్, మూవీ చేయడం ఇదే తొలిసారి. ఈ సినిమా కథ వినగానే నచ్చింది కొత్తగా అనిపించింది అందుకే సినిమా చేసేందుకు ముందుకొచ్చా. నేను ఇలాంటి కథల్లో, క్యారెక్టర్స్‌లో నటించాలి అనేది మైండ్‌లో పెట్టుకోలేదు.

## ఆనంద్ దేవరకొండ పర్‌ఫార్మెన్స్ హైలైట్ అవుతుంది



ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ "గం..గం.. గణేశా". ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్‌గా కనిపించనున్నారు. ఈ సినిమాను హై–లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. "గం..గం.. గణేశా" రేపు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. తాజా ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ ఉదయ్ శెట్టి. నేను విజయేంద్రప్రసాద్‌గారి టీమ్‌లో రైటర్‌గా వర్క్ చేసేవాడిని. ఒకసారి హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నాను. ఆ టైమ్‌లో ఈ స్టోరీ లైన్ ఫ్లాష్ అయ్యింది. నా ఫ్రెండ్, దర్శకుడు అనుదీప్ కేవీ ద్వారా ఆనంద్ దేవరకొండ టీమ్‌కు ఈ స్క్రిప్ట్ సినాప్సిస్ పంపించాను. ఆ సాయంత్రమే నాకు ఫోన్ వచ్చింది. వచ్చి ఒకసారి కలవండి అని. నేను వెళ్లి స్క్రిప్ట్ గురించి వాళ్లకున్న డౌట్స్ క్లియర్ చేశాను. ఆ తర్వాత ఈ ప్రాజెక్ట్ చేద్దామని ఆనంద్ చెప్పారు. అలా "గం.. గం..గణేశా" జర్నీ బిగిన్ అయ్యింది. ఆనంద్ దేవరకొండ ఇప్పటిదాకా బాయ్ నెక్ట్ డోర్ క్యారెక్టర్స్ చేశారు. సాఫ్ట్ నేచర్ రోల్స్‌లో కనిపించాడు. "గం.. గం..గణేశా"లో హీరో క్యారెక్టర్ గ్రే షేడ్స్‌లో ఉంటుంది. చాలా ట్రిక్కీ క్యారెక్టర్ హీరోది. ఫంకీగా ఉంటాడు ఎనర్జిటిక్‌గా కనిపిస్తాడు. ఇలాంటి క్యారె క్టర్ ఆనంద్‌కు కొత్తగా ఉంటుంది. ఎందుకంటే అతను ఇలాంటి క్యారెక్టర్ ఇప్పటిదాకా చేయలేదు. అతనే కరెక్ట్ ఆప్షన్ అనిపించింది. అలా ఆనంద్ ను అప్రోచ్ అయ్యాను. వినాయకుడి విగ్రహం చుట్టూ తిరిగే కథ ఇది. ఆ విగ్రహం సంపాదించుకునేందుకు చాలా మంది ప్రయత్నిస్తుంటాడు. ఈ సినిమాలో అన్నీ గ్రే క్యారెక్టర్స్ ఉంటాయి. ఒక హీరోయిన్‌ని మాత్రం మంచి క్యారెక్టర్‌లో చూపిస్తున్నాం. మరో హీరోయిన్ నెగిటివ్‌గా బిహేవ్ చేస్తుంది. అయితే తను బ్యాడ్ కాదు పరిస్థితుల వల్ల అలా ప్రవర్తించాల్సివస్తుంది.

## 'మనమే' పాట విడుదల

రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో శర్వానంద్ 'మనమే' మేకర్స్ ప్రమోషన్స్ డోస్ పెంచారు. మ్యూజికల్ ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుగుతున్నాయి. మొదటి రెండు పాటలు ఇప్పటికే చార్ట్ బస్టర్స్ అయ్యాయి. ఈ రోజు మేకర్స్ మూడవ సింగిల్ టప్పా టప్పా పాటని విడుదల చేశారు ఈ పాటను ఈ సంవత్సరం పెళ్లి పాటగా ప్రమోట్ చేస్తున్నారు, ఈ



అందమైన పాటను విని, కలర్ విజువల్స్ చూసిన తర్వాత అందరూ దీనిని అంగీకరిస్తున్నారు. హేషామ్ అబ్దుల్ వహాబ్ అందరూ ఎంజాయ్ చేసే పర్ఫెక్ట్ వెడ్డింగ్ సాంగ్‌ని అందించారు. ప్రోగ్రామింగ్, ఆర్కెస్ట్రేషన్ అద్భుతంగా ఉన్నాయి. రామ్ మిరియాల, హేశం తమ వోకల్స్‌తో మెస్మరైజ్ చేయగా, కాసర్ల శ్యామ్ సాహిత్యం గుర్తుండిపోతుంది.


## కమర్షియల్ అంశాలతో కూడిన ఎమోషనల్ మూవీ "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి"


మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం "గ్యాంగ్స్ ఆఫ్ గోదా వరి". శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పు టూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సిని మాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. ప్రముఖ స్వరకర్త యువన్ శంకర్ రాజా సంగీతం అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు, ప్రచార చిత్రా లకు విశేష స్పందన లభిం చింది. భారీ అంచనాలతో మే 31వ తేదీన "గ్యాంగ్స్ ఆఫ్ గోదా వరి" చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథా నాయ కుడు విశ్వక్ సేన్, నిర్మాత సూర్యదేవర నాగ వంశీ సినిమాకి సంబం ధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకోవ డంతో కాదు, సినిమా పట్ల తమకున్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. **విశ్వక్ సేన్:** మా సినిమాలో కేవలం రెండు మూడు మాత్రమే అటువంటి సంభాషణలు ఉన్నాయి. అవి కూడా ట్రైలర్ కే పరిమితం. సినిమాలో మ్యూట్ చేయబడ్డాయి. అందుకే మా సినిమాకి సెన్సార్ వారు యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చారు. ట్రైలర్ లో కూడా ఆ సంభాషణలు ఎందుకు పెట్టామంటే.. ఆ పాత్రలలోని భావోద్వేగాలను ప్రేక్షకులకు నిజాయి తీగా పరిచ యం చేయడం కోసమే. నిజానికి నేను ఈ సినిమా చేస్తున్న సమయంలో.. ఇది యువతకి మాత్రమే నచ్చేలా ఉంటుంది అనుకున్నాను. కానీ మొత్తం సినిమా పూర్తయ్యి ఫైనల్ కాపీ చూసిన తరువాత.. నాకు ఈ సినిమా విలువ తెలిసింది. ఎక్కడా ఇబ్బందికర సన్నివేశాల ఉండవు. చిన్న పిల్లలతో కలిసి చూడొచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది కుటుంబ ప్రేక్షకుల సినిమా. **నాగవంశీ:** కొందరు ట్రైలర్‌లోని కేవలం ఆ రెండు సంభాషణలను ఎందుకు పట్టించుకుంటున్నారో అర్థంకావడంలేదు. ఒక స్లమ్ కుర్రాడు ఎలా మాట్లాడతాడో దానిని నిజాయితీగా చూపించడం కోసం మాత్రమే అలాంటి డైలాగ్‌లు పెట్టడం జరిగింది. సినిమాల పట్ల ఎంతో అవగాహన ఉన్న అన్నపూర్ణ సుప్రియగారు ఫోన్ చేసి ట్రైలర్ బాగుంది అన్నారు. కథని, పాత్రలను ఫాలో అయితే.. అందులోని ఎమోషన్ మనకి అర్థమవుతుంది. **విశ్వక్ సేన్:** కమర్షియల్ అంశాలు ఉంటూనే కొత్తగా ఉంటుంది. తెలుగులో ఇదొక కొత్త ఫార్ములాతో వస్తున్న సినిమా. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చూశాక ఒక మంచి సినిమా చేశానని సంతృప్తి కలిగింది. నా కెరీర్ లో గుర్తుండిపోయే సినిమా అవుతుంది.











PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.